
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 306 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 22 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 306 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 22 September 2024 PAGES : 8 PRICE : 5/-

# జగన్ ప్రభుత్వంలో అనేక అపచారాలు



- ఏడుకొండలవాడే చెప్పించాడేమో.. చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్..
- తిరుమల లడ్డూ విషయంలో జగన్ చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి
- ఇది చాలా సున్నితమైన అంశం అని, దీనిపై లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది
- తాను ఏ పని చేసినా మనసులో వెంకటేశ్వర స్వామిని స్మరించుకున్నాకే పని మొదలు పెడతా
- జగన్ పాలనలో దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేసే ఎన్నో దుస్సాహాలు చేశారు
- శ్రీవారి లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటని ఆగ్రహం
- తిరుమల ఆలయం సెట్టింగ్‌ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి?

**అమరావతి**

తిరుమల లడ్డూ వ్యవహారంలో ఆచితూచి వ్యవహరిస్తున్నామని సున్నితమైన ఈ అంశంపై లోతుగా విచారణ చేస్తున్నాని తెలిపారు చంద్రబాబు. టీడీపీ ఆఫీస్‌లో మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో చంద్రబాబు కీలక అంశాలు ప్రస్తావించారు. రివర్స్ టెండరింగ్‌తో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని జగన్‌పై మండిపడ్డారు. అందులో భాగంగానే తిరుమల లడ్డూ వ్యవహారంలో కూడా కలుగుజేసుకొని భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై వేద పండితులు మఠాధిపతులతో చర్చలు కూడా జరుపుతామన్నారు. తాను ఏ పని చేసినా మనసులో వెంకటేశ్వర స్వామిని స్మరించుకున్నాకే పని మొదలు పెడతానన్నారు చంద్రబాబు. ఇంటి ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి అని తన చిన్నతనంలో ఇంటి దగ్గర నుంచి చూస్తే తిరుమల కొండ కనిపించేదని చెప్పుకొచ్చారు. అలా చాలా మందికి ఆ నమ్మకం ఉందని అలాంటి వారందరి మనోభావాలను జగన్ దెబ్బతీశారని మండిపడ్డారు. జగన్ పాలనలో రాముడు తల నరికే ఎన్నో దుస్సాహసాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ విషయంలో జగన్ చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఇది చాలా - మిగతా3లో



# రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలి

- అందుకే కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తున్నాం
- విజయవాడలో సీఐఐ సదస్సులో హాజరైన మంత్రి నారా లోకేశ్
- గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు
- పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు
- పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చు
- విశాఖను ఐటీ హబ్‌గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతాం

**విజయవాడ**

పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని తాజ్ వివాంత హోటల్‌లో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన - మిగతా3లో

## ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణ స్వీకారం



- సీఎంగా ప్రమాణం చేయిచిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా
- ప్రమాణ స్వీకారానికి హాజరైన కేజ్రీవాల్
- కల్కాజీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అతిశీ
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కావడం తెలిసిందే



# జగన్ అంటే చంద్రబాబుకు ఎందుకంత భయం

- తిరుమల లడ్డూ వివాదంపై అంబటి రాంబాబు ఫైర్
- ఈ రకంగా జగన్ పై కక్ష తీర్చుకోవద్దు: అంబటి రాంబాబు
- జగన్ పై రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న అంబటి
- దేవుడి పేరుతో జగన్ పై కక్ష తీర్చుకోవద్దని వ్యాఖ్య
- రాష్ట్రంలో ఏం జరిగినా జగన్ పై తోసేస్తున్నారని మండిపాటు

**విజయవాడ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జగన్ పై అసత్య ఆరోపణలు చేస్తూ, ఆయనను అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు ఉందని దుష్ప్రచారం చేయడం దారుణమని అంబటి అన్నారు. అది కేవలం టీడీపీ నేతల అనుమానం మాత్రమేనని... - మిగతా3లో

# జనసేనలోకి వైసీపీ మాజీ ఎమ్మెల్యే

- పవన్ సమక్షంలో చేరికకు ముహూర్తం ఫిక్స్
- పవన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య
- ఇటీవలే వైసీపీకి గుడ్ బై చెప్పిన కిలారి రోశయ్య
- రేపు జనసేనలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే
- గత ఎన్నికల్లో గుంటూరు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన రోశయ్య



**విజయవాడ**

వైసీపీ నుంచి ఇతర పార్టీలలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇటీవలే వైసీపీకి మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య రాజీనామా చేశారు. ఈరోజు ఆయన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. కిలారి రోశయ్య రేపు జనసేనలో చేరుతారని ఆ పార్టీ వర్గాలు ప్రకటించాయి. 2019 ఎన్నికల్లో రోశయ్య పొన్నూరు నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొం దారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. రోశయ్యతో పాటు ఆయన వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు.

వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆయన జనసేన కండువా కప్పుకోనున్నారు. - మిగతా3లో



## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు!

- ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బెంగళూరులోని హైగ్రౌండ్ పోలీసులు
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆందోళన కలిగించాయన్న అమిత్ మాలవీయ
- రిజర్వేషన్లు తొలగించే కుట్రలో రాహుల్ గాంధీ ఎన్నటికీ విజయం సాధించలేరన్న అమిత్
- కొన్ని అంశాలపై భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయి
- ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు రాహుల్

# ఆలయంలో మహాశాంతి యాగం

- తిరుమల శ్రీవారి లడ్డూ వివాదం..
- టీటీడీ సంచలన నిర్ణయం, వెంటనే అవి కూడా రద్దు?
- టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది.
- వెంటనే వాటిని కూడా రద్దు చేసిన టీటీడీ
- ఆగమ సలహాదారులు, అధికారులతో ఈవో శ్యామలరావు భేటీ
- లడ్డూ కల్తీ అయిందన్న నేపథ్యంలో సలహా కోరిన అధికారులు
- మహాశాంతి యాగం నిర్వహించాలని సూచించిన ఆగమశాస్త్ర పండితులు

**తిరుపతి**

తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగిస్తున్న కల్తీ నెయ్యిని ఉపయోగించారనే అంశంపై టీటీడీ కూడా స్పందించింది. తాను టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి తిరుమలలో పరిపాలనాపరంగా ఎన్నో మార్పులు తీసు కొచ్చామన్నారు శ్యామలరావు. లడ్డూకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అయితే టీటీడీ లడ్డూ ప్రసాదం నెయ్యితో పాటుగా తిరుమల శ్రీవారి నైవేద్య అన్న ప్రసాదాలకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది టీటీడీ. తిరుమల ఆలయంలో శ్రీవారి నైవేద్య అన్నప్రసాదాలలో వినియోగించే గో ఆధారిత ముడి సరుకులైన నెయ్యి, బెల్లం, బియ్యాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జే శ్యామలరావు తెలిపారు. భక్తుల అభిప్రాయాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక నిపుణుల కమిటీని త్వరలో ఏర్పాటు చేసి వారు అందించే నివేదిక మేరకు - మిగతా3లో





# ఆలయంలో మహాశాంతి యాగం

-మొదటిపేజీ తరువాయి

ఈ ముడి సరుకులను శ్రీవారి నైవేద్య ప్రసాదంలో వినియోగించాలా, పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంటామని ఈవో తెలిపారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి శ్రీవేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జే శ్యామలరావు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో పాటు, ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల దైవత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లడ్డు ప్రసాదంలో నాణ్యత, రుచి ఉండేలా చూడాలని, పవిత్రతను పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశించినట్లు చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా నూతనంగా టీటీడీ పరిపాలన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి లడ్డూల నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం ప్రారంభించామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లడ్డు ల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో లడ్డు తయారీదారులు, మాట్లాడిన తరువాత, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్ ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపిందన్నారు. టీటీడీకి ఐదు మంది నెయ్యి సరఫరాదారులు ఉన్నారన్నారు. వారి ధరలు రూ. 320 నుంచి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపరామ్ డైరీ, వైష్ణవి, శ్రీ పరాగ్ మిల్క్ మరియు ఏఆర్ డెయిరీ. ప్రాథమికంగా ఈ రేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయన్నారు.





నాణ్యమైన నెయ్యిని సరఫరా చేయాలని సరఫరాదారులందరినీ కోరినట్లు చెప్పారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపబడుతుందని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్ చేయనున్నట్లు వారిని హెచ్చరించినట్లు తెలిపారు. హెచ్చరించిన తర్వాత కూడా, ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రఖ్యాత ఎన్ డిడిబి సిఏఎల్ ఎఫ్, ఆనంద్‌కు పంపిన నమూనాపై ఏస్-విలువ విశ్లేషణ నిర్వహించబడిందన్నారు. ఇందులో నెయ్యి నాణ్యత ప్రమాణాలు నిర్దేశించిన పరిమాణంలో లేదని నిర్ధారణ అయిందని తెలిపారు. ఇందులో సోయా బీన్, పొద్దుతిరుగుడు, వంటివి గుర్తించినట్లు చెప్పారు.

స్వచ్ఛమైన పాల కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఏస్-విలువ 98.05 మరియు 104.32 మధ్య ఉంటుంది, అయితే పరీక్షించిన నమూనా 23.22 మరియు 116 నుండి గణనీయ వ్యత్యాసాలను చూపిందన్నారు. ఈ నమూనాలు వెజిటబుల్ ఆయిల్ కల్తీని కూడా సూచించాయాన్నారు. టీటీడీకి ల్యాబ్ లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు లేకపోవడమే నాణ్యత లోపానికి కారణమన్నారు. సరఫరాదారులు ఈ లోపాలను ఆధారంగా చేసుకొని కల్తీ నెయ్యి సరఫరా చేశారన్నారు. ఇటువంటి కల్తీ నెయ్యి సరఫరాలను గుర్తించి అరికట్టడానికి నుడబ్ రూ. 75 లక్షల నెయ్యి కల్తీ పరీక్ష పరికరాలను విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. నూతన ల్యాబ్ ను వచ్చే డిసెంబర్ లేదా జనవరి నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది అన్నారు.

# జనసేనలోకి వైసీపీ మాజీ ఎమ్మెల్యే..

-మొదటిపేజీ తరువాయి

2019 ఎన్నికల్లో పొన్నూరు శాసనసభ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రపై విజయం సాధించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పొన్నూరు టికెట్‌ను ఆయనకు కేటాయించలేదు. గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని అధిష్టానం ఆదేశించింది. రోశయ్య ఇష్టం లేకపోయినా ఎంపీగా పోటీచేశారు. ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూశారు. పొన్నూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడంతో రోశయ్య పార్టీలోనే ఉన్నా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వచ్చారు. ఎన్నికల ఫలితాలు వైసీపీకి సానుకూలంగా రాకపోవడంతో వైసీపీకి ఆయన ఇటీవల రాజీనామా చేశారు. తన అనుచరులతో చర్చించిన తర్వాత జనసేనలో చేరాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో కిలారి రోశయ్య జనసేనలో చేరనున్నారు. వైసీపీకి రాజీనామా చేసిన తర్వాత ఏ పార్టీలో చేరాలనేదానిపై తీవ్రంగా ఆలోచించిన కిలారి రోశయ్య చివరకు జనసేనను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

**జనసేనలోకి ఎందుకంటే..**

కిలారి రోశయ్యను టీడీపీలో చేరాలని కొందరు సూచించినా.. ఆ పార్టీలో కిలారి రోశయ్యను చేర్చుకునే అవకాశాలు తక్కువగా ఉండటంతో ఆయన జనసేనలోకి వెళ్లాలనే నిర్ణయానికి వచ్చారట. టీడీపీ నుంచి పొన్నూరు నియోజకవర్గంలో బలమైన నేతగా ధూళిపాళ్ల నరేంద్ర ఉన్నారు. ధూళిపాళ్లకు, రోశయ్యకు వ్యక్తిగతమైన కక్షలు ఏమి లేకపోయినప్పటికీ రాజకీయంగా 2019 నుంచి 2024 వరకు ఇద్దరు వేర్వేరు పార్టీల నుంచి ప్రత్యర్థులుగా తలపడ్డారు. ఐదేళ్లపాటు ధూళిపాళ్ల నరేంద్రను అప్పటి వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు పెట్టింది. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించిందనే విమర్శలు ఉన్నాయి. పొన్నూరు నియోజకవర్గంలో ధూళిపాళ్ల నరేంద్రను వైసీపీ టార్గెట్ చేసింది. అయినప్పటికీ ఆయన వైసీపీ అరాచకాలకు ఎదురొడ్డి నిలబడ్డారు. ప్రస్తుతం టీడీపీ అధికారంలో ఉంది. ఈ సమయంలో కిలారి రోశయ్యను పార్టీలో చేర్చుకుంటే కేడర్‌కు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందనే ఆలోచనతో రోశయ్యను టీడీపీలో చేర్చుకోకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతోనే రోశయ్య టీడీపీలో చేరేందుకు ప్రయత్నాలు చేయకుండా.. జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారట.

**రాజకీయ కుటుంబం నుంచి..**

కిలారి వెంకట రోశయ్య రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు. ఆయన తండ్రి కిలారి కోటేశ్వరరావు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డు కౌన్సిలర్‌గా, చైర్మన్‌గా పనిచేశారు. కిలారి కోటేశ్వరరావు 1989లో గుంటూరు-2 అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకుని రోశయ్య రాజకీయాల్లోకి వచ్చారు. 1985లో జేకేసీ కళాశాల ఉపాధ్యక్షుడిగా కిలారి వెంకట రోశయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . 1993లో గుంటూరు మిర్చి యార్డు సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 1994లో గుంటూరు మిర్చి యార్డు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికై.. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009లో తెనాలి నుంచి పీఆర్‌పీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత వైసీపీలో చేరి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు.

# జగన్ ప్రభుత్వంలో అనేక అపచారాలు..

-మొదటిపేజీ తరువాయి

సున్నితమైన అంశం అని, దీనిపై లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ మాట్లాడారు. తాను ఏ పని చేసినా మనసులో వెంకటేశ్వర స్వామిని స్మరించుకున్నాకే పని మొదలు పెడతానని సీఎం చంద్రబాబు చెప్పారు. తమ ఇంటి ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి అని అన్నారు. తన చిన్నతనంలో తన ఇంటి దగ్గర నుంచి చూస్తే తిరుమల కొండ కనిపించేదని చెప్పారు.

**జగన్ తీరుపై ఫైర్..**

జగన్ పాలనలో దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేసే ఎన్నో దుస్సాహాలు చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తిరుమల వెంకన్న స్వామితో ఎవరూ ఆటలాడకూడదన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు అన్నింటిలో తనిఖీలు చేపిస్తున్నామని సీఎం చెప్పారు. కిలో 600 రూపాయలు పైన అమ్మే నెయ్యి 320 రూపాయలకే ఎలా లభించిందని సీఎం ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేశారంటూ జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై వేద పండితులు, మఠాధిపతులతో చర్చలు జరుపుతామన్నారు.

**జగన్ ప్రభుత్వంలో అనేక అపచారాలు..**

గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయని సీఎం చంద్రబాబు విమర్శించారు. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేకుండా పోయిందన్నారు. నిందితులపై కనీసం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇలా ఒక్కటని కాదు.. నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదని సీఎం అన్నారు. నాడు ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకున్నారని.. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదని విమర్శించారు. పోలవరం, అమరావతి నాశనం చేసి.. వాటిపైనా ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారని జగన్ పాలనా తీరును సీఎం చంద్రబాబు తూర్పారబట్టారు.

**అందుకే మాఫియా డాన్..**

జగన్ తన సొంత బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.. నేడు ప్రకాశం బ్యారేజీలో బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారని విమర్శించారు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో



ఎస్కోబార్‌తో పోల్చానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్‌డీడీబీ రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా బుకాయించే వాళ్లను ఏమనాలని ప్రశ్నించారు. రూ. 320 కే కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుందని సీఎం ప్రశ్నించారు. శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటని ప్రశ్నించారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి కదా అని అన్నారు.

**ఏడుకొండలవాడే తనతో మాట్లాడించాడేమో..**

తప్పు చేసింది కాక.. ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ జగన్ తీరుపై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మారిన వెంటనే తిరుమలను ప్రక్షాళన చేయమని కొత్త ఈవోకు చెప్పానన్నారు. ఆయన అనేక చర్యలు తీసుకున్నారని సీఎం చెప్పారు. లడ్డూ నాణ్యతను పెంచారన్నారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారన్నారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి నెయ్యి కొనుగోలు చేశారన్నారు. ఈవో టీటీడీని ప్రక్షాళన చేశారు కానీ.. ఇవన్నీ బయటకు వచ్చి చెప్పలేదన్నారు. ఇప్పుడు ఆ ఏడు కొండలవాడే తనతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించారేమో అని సీఎం అన్నారు. ఆ దేవుడే తన నోటి నుంచి నిజాలు చెప్పించాడేమోనని అన్నారు. 'ఆ దేవుడే నా నోటి నుంచి నిజాలు చెప్పించాడు. మనం నిమిత్తమాత్రులం మాత్రమే. దేవుడే అన్నీ చేయిస్తాడు. టీటీడీ విషయంలో నెక్స్ట్ ఏం చేయాలి? ఎలా చేయాలి? అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఆయనకెలా సర్టిఫికెట్ ఇస్తారు..**

సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారని నిలదీశారు. తిరుమల సెట్‌ను ఇంట్లో వేసుకున్నవారిని ఏమనాలని నిలదీశారు. కేరళ గురువాయూర్ టెంపుల్‌లో చొక్కా విప్పి వెళ్లాలని.. అది సంప్రదాయం అని.. అందరూ పాటించాలన్నారు. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయన్న సీఎం.. వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. శ్రీవారి లడ్డూ కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. 1817 నుంచి శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోందన్నారు. అయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డూ తయారు చేయాలని చూశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమలపై దృష్టి సారించామని... టీటీడీని ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పానని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక లడ్డూ నాణ్యత పెంచి, పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని చంద్రబాబు వివరించారు. లడ్డూ నాణ్యత పెంచడం కోసం నందిని సంస్థ నుంచి నెయ్యి కొనుగోలు చేశారని తెలిపారు.

ప్రక్షాళన చేయమని చెప్పడం ఆలస్యం... అన్ని పనులు చకచకా చేసేశారని టీటీడీ ఈవో శ్యామలరావును అభినందించారు. ఇవన్నీ ఆయన ప్రతి రోజూ బయటికొచ్చి చెప్పుకోలేదని... ఈవోగా తన పని తాను చేసుకుంటూ పోయారని కితాబిచ్చారు. టీటీడీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనేది చర్చిస్తున్నామని... జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంప్రోక్షణ తీరుతెన్నులు ఎలా ఉండాలో సలహాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో నాణ్యత పరీక్షలు, సంప్రోక్షణ చేపట్టాలనుకుంటున్నామని... ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నామని వివరించారు. రోజూ మూడుసార్లు పరీక్షలు చేశామని ఎవరిని మభ్యపెడుతున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ ఏడు కొండలను.. రెండు కొండలు అన్నాడని.. అప్పుడు పోరాడామని సీఎం చెప్పారు. అమరావతిలో రూ. 250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదామని భావిస్తే.. దానిని కుదించారన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతామని సీఎం చెప్పారు.

## రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలి

-మొదటిపేజీ తరువాయి

సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి వారు ఏం ఆశిస్తున్నారో ఈ సదస్సులో చర్చించడం జరిగిందని వెల్లడించారు. ఇందుకోసం కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చని అన్నారు.. కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇస్తామని తెలిపారు. ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలని, ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు, ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇక, రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలని ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖను ఐటీ హబ్ గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు.

నూతన ఆలోచనలతో ముందుకు వెళుతున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారికి రావాల్సిన రాయితీలు, వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చామని తెలిపారు. గతంలో టీడీపీ హయాంలో ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు ఉండేదని, సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఉండేదని వెల్లడించారు. గత ప్రభుత్వం ఈడీబీని మూసేసింది. మూసేసిన ఈడీబీని పునరుద్ధరించాం. ఈడీబీలో పనిచేసినవారందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. వారందరూ ఈడీబీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక యంగ్ ఐఏఎస్ ఆఫీసర్ ను కూడా ఈడీబీ సీఈవోగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

**వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలతో దేశానికి కూడా చెడ్డపేరు వచ్చింది**

వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోలార్ పవర్ పీపీఏలను రద్దు చేయడం వల్ల రాష్ట్రంతో పాటు దేశం కూడా నష్టపోయిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల మన దేశానికి చెడ్డ పేరు వచ్చిందని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా పాలన మారకూడదని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. వైసీపీ పాలనలో పారిశ్రామిక రంగం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని... తమ ప్రభుత్వం పరిశ్రమలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని లోకేశ్ చెప్పారు. వైసీపీ ప్రభుత్వం మాదిరి రహస్య జీవోలను తాము ఇవ్వమని... ప్రతి అంశాన్ని ప్రజల ముందు ఉంచుతున్నామని లోకేశ్ తెలిపారు. హౌస్ అరెస్టులు, గేట్లకు తాళ్లు కట్టడం వంటివి తమ ప్రభుత్వంలో ఉండవని అన్నారు. చంద్రబాబు పరదాలు కట్టుకుని తిరిగే ముఖ్యమంత్రి కాదని చెప్పారు. తిరుమల లడ్డూ విషయంలో అపవిత్ర పదార్థాలు కలిపిన వ్యవహారంలో తాము విసిరిన సవాల్ ను వైసీపీ నేతలు ఎందుకు స్వీకరించలేదని ప్రశ్నించారు. తాను 24 గంటల పాటు తిరుపతిలోనే ఉన్నానని... కానీ వైసీపీ నేతలు చర్చకు రాలేదని ఎద్దేవా చేశారు.

## జగన్ అంటే చంద్రబాబుకు ఎందుకంత భయం..

-మొదటిపేజీ తరువాయి

లడ్డూలో కానీ, నెయ్యిలో కానీ కల్తీ జరిగినట్టు నిరూపణ అయితే చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. దేవుడి పేరు చెప్పి జగన్ పై కక్ష తీర్చుకోవద్దని అన్నారు. జగన్ పై కోపం ఉంటే మరో విధంగా తీర్చుకోవాలని చెప్పారు. చంద్రబాబు సంగతి ఆ వేంకటేశ్వరస్వామే చూస్తాడని అన్నారు.

తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. వైఎస్ జగన్‌పై రాజకీయ కక్షతోనే చంద్రబాబు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. జగన్‌ను రాజకీయంగా అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్‌పై బురద జల్లుతున్నారని అన్నారు. జగన్ అంటే చంద్రబాబుకు ఎందుకంత భయమని ప్రశ్నించారు. గుంటూరు జిల్లాలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి రాంబాబు మాట్లాడారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వాడారని టీడీపీ అసత్య ప్రచారం చేస్తున్నారని అంబటి రాంబాబు అన్నారు. కల్తీ నెయ్యి వాడారని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి రిపోర్టు వచ్చి రెండు నెలలైతే ఇన్ని రోజులు ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. టెస్టులకు పంపించిన మూడు నెయ్యి కంటైనర్లు ఎవరి హయాంలో వచ్చాయని ప్రశ్నించారు. నెయ్యి ట్యాంకర్లు చంద్రబాబు హయాంలోనే వచ్చాయని తెలిపారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు 18 సార్లు నెయ్యిని రిజెక్ట్ చేశామని గుర్తు చేశారు. మొదట వనస్పతి ఆయిల్ కలిసిందని టీటీడీ ఈవో ప్రకటించారని.. ఇప్పుడేమో సీఎం చంద్రబాబు చెప్పిన అంశాన్ని సమర్థించేందుకు కష్టపడుతున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు రుజువు చేయలేరని అంబటి రాంబాబు అన్నారు. దీనిపై తిరుమలలో ప్రమాణం చేయడానికి అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తాము చేసిన ఆరోపణలు నిజమేనని ప్రమాణం చేయడానికి చంద్రబాబు, నారా లోకేశ్‌కు ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తిరుమల శ్రీవారిని వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏం జరిగినా జగన్ పై తోసేస్తున్నారని అన్నారు. బుడమేరు, ఏలూరుకు వచ్చిన వరదలను కూడా జగపైకి నెట్టేశారని... ప్రకాశం బ్యారేజ్ ను పడవలు ఢీకొంటే దాన్ని కూడా జగన్ కుట్ర అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్మార్గమైన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు ఆ దేవుడే శిక్ష వేస్తాడని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు దుర్మార్గమైన, నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు.

## సూపర్ సిక్స్ అంటే ఇదేనా..

**చంద్రబాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి సెటైర్లు**

**తిరుమల వెయ్యికాళ్ల మండపం ఎందుకు కూల్చావు.**

**విజయవాడలో 50కు పైగా గుళ్ళు ఎందుకు కూల్చావు.**

**దుర్గమ్మ గుడిలో క్షుద్ర పూజలు ఎందుకు చేసావు.**

**బూట్లు వేసుకుని ఎందుకు పూజలు చేస్తావు.**

**రాష్ట్రంలో విగ్రహాలు ధ్వంసం చేసి మాపై నిందలు ఎందుకు వేశావు.**

**విశాఖపట్టణం :** ఏపీలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనపై వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి విమర్శలు గుప్పించారు. తన మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకనే తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రసాదంలో ఏ కల్తీ లేదని, కల్తీ అంతా నీ బుర్ర, మనసులోనే ఉందని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ఆరోపణలే తప్ప నీ జీవితంలో నిరూపణలు ఉండవని ఎద్దేవా చేశారు. డబ్బు సంపాదన కోసమే నీకు అధికారం తప్ప ప్రజల కోసం కాదని చంద్రబాబును ఉద్దేశించి విజయసాయిరెడ్డి అన్నారు. ఆ డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేస్తావని విమర్శించారు. విలువలకు ఎన్నడో వలువలు ఊడ్చిన నువ్వు ఒక్క మనిషివేనా అని తీవ్ర విమర్శలు చేశారు. దేవదేవుడు నిన్ను ఎప్పటికీ క్షమించడని అన్నారు. కలియుగంలో నీ అంత పాపం ఎవరూ చేసి ఉండరని అన్నారు. నీ ప్రవర్తనతో రావణాసురుడు, కంసుడు, కీచకుడు సిగ్గుపడేలా చేశావని వ్యాఖ్యానించారు. నీలాంటి వ్యక్తి పాలకుడు కావడం తెలుగు జాతి దురదృష్టమని విమర్శించారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సూపర్ సిక్స్ హామీలు ఇవే అంటూ విజయసాయి రెడ్డి సెటైర్లు వేస్తూ ఒక ట్వీట్ చేశారు.

1. సామూహిక హింసకు ప్రేరేపించి వైసీపీ మద్దతుదారులను హత్య చేయించారు.
2. మూడు నెలల్లోనే 19 వేల కోట్లను అప్పు తీసుకొచ్చారు.
3. కీలక సంక్షేమ పథకాలను నిలిపివేశారు.
4. కృష్ణా నది కరకట్టపై ఉన్న తన అక్రమ నివాసాన్ని కాపాడుకోవడం కోసం విజయవాడ వరదలకు కారణమయ్యారు.
5. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అనుకూలంగా మూడింటిలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లను మూసివేశారు.
6. తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు టీటీడీ లడ్డూలపై నిరాధారమైన దుష్ప్రచారాన్ని మొదలుపెట్టారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాలినేనిని కలిసి మద్దతు తెలిపిన ఎంఎన్ రెడ్డి

## ఎంతదాకైనా మీ వెంటే మేము..





(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, సెప్టెంబర్ 21)
మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్న నేపథ్యంలో మాజీ డి ఆర్ డి యు సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్.ఎన్ రెడ్డి బాలినేనితో మాట్లాడుతూ మీరు ఎక్కడ ఉన్నా...ఏ పార్టీలో ఉన్నా మీ అడుగు జాడల్లో నడుస్తామని, మీ మాట మాకు దైవ వాక్కుతో సమానం అని తెలిపారు. అందుకు సానుకూలంగా (తరువాయి 4లో...)

# జనసేనలోకి రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్

### 26న ముహూర్తం ఫిక్స్

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)
జనసేన పార్టీలోకి ఈనెల 26వ తేదీన చేరెందుకు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పచ్చ జెండా ఊపినట్టు రవి శంకర్ గ్రూప్స్ అధినేత కంది రవి శంకర్ తెలిపారు. ఒంగోలులోని రవి ప్రియ మాల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవిశంకర్ మాట్లాడుతూ గత మూడు నెలల కాలంగా జనసేన పార్టీలోకి చేరేందుకు పవన్ కళ్యాణ్‌ని అనుమతి కోరామన్నారు. ఈ నెల 13వ తేదీన అపాయింట్మెంట్ ఫిక్స్ అయిందని, అనివార్య కారణాల వల్ల శనివారం పవన్ కళ్యాణ్ మంగళగిరిలోనే కార్యాలయంలో కలిశామన్నారు. గంటకు పైగా జరిగిన చర్చలలో తాను పార్టీలోకి (తరువాయి 4లో...)

# మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తికి ప్రత్యేక కార్యక్రమం

## కలెక్టర్ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 21)
జిల్లాలో మంజూరైన గృహలన్నిటినీ పూర్తి చేయడానికి మన ఇల్లు, మన గౌరవం పేరుతో ప్రభుత్వం ఈనెల 28న ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్ తో కలసి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ ఈఈ, డిఈ, ఎఈలతో సమావేశమై ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం కింద జిల్లాకు కేటాయించబడిన గృహ నిర్మాణాల పురోగతిపై మున్సిపాలిటీలు, మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం 1.0 క్రింద మంజూరైన ఇళ్ళలో అసంపూర్ణంగా ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తికి ఈ నెల 28న మన ఇల్లు- మన గౌరవం పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఇందుకు సంబందిత అధికారులందరూ సన్నద్ధం కావాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, మునిసిపల్ కమిషనర్లు హౌసింగ్ లేఔట్ లలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి అసంపూర్ణంగా ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలలో ఎక్కువ లే ఔట్లు ఉన్నాయని, కమీషనర్లు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీలలో లబ్దిదారులను వారికి మంజూరు చేసిన గృహాల వద్దకు తీసుకు వెళ్లి చూపించి, నిర్మించుకోడానికి అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ గృహ నిర్మాణాలన్నీ 2025 మార్చి నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందరోజుల లక్ష్యం కింద జిల్లాకు 3,044 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం గా కేటాయించగా, ఇప్పటివరకు 345 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2,699 ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేసేలా ఈ నెల 24 లేదా 25వ తేదీన మండల స్థాయిలో, ఈ నెల 26 న గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులను, హౌసింగ్ అధికారులను, ఎంపిడిఓ లను, తహసిల్దార్లను ఆదేశించారు. ఆర్థిక పరంగా సమస్యలు ఉన్నట్లయితే స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని, లేఔట్ లలో ఇండ్ల నిర్మాణాల పూర్తికి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావడం ద్వారా సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని, గృహ నిర్మాణాలకు సంబంధించి (తరువాయి 4లో...)

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా అధికారులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 21)
ఒంగోలుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి యన్ వెంకటేశ్వర్లు ని శనివారం ఎన్.ఎస్.పీ. గెస్ట్ హౌస్ నందు ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఏ భారతి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్.శ్రీనివాస రావు, ఇతర అధికారులు, బార్ అసోసియేషన్

4





# బాలినేనితో కలిసి పనిచేయలేం

వైసీపీలో ఉండి టీడీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశారు

అక్రమ కేసులు బనాయించిన వ్యక్తి బాలినేని

దామచర్ల అభిమానులు

ఫ్లెక్సీలో తమ అభిమాన నేతను చిన్నది చేసి కించపరిచారు

ఆందోళన చేపట్టిన టీడీపీ నాయకులు

ఫ్లెక్సీ తొలగించిన మున్సిపల్ సిబ్బంది

4



# ధన్యజీవి కామ్రేడ్ పివిఆర్ చౌదరి

40 సంవత్సరాల జీవితాన్ని ప్రజా పోరాటాలకే అంకితం చేసిన వ్యక్తి

కార్మిక వర్గం, పేదలకు ఆత్మబంధువు

పివిఆర్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయం

పివిఆర్ చౌదరి సంతాప సభలో పలువురు వక్తలు

4






# ధన్యజీవి కామ్రేడ్ పివిఆర్ చౌదరి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

కార్మిక సంఘం నాయకుడిగా, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా, కళాకారుడిగా, యువజన నేతగా, విద్యార్థి సంఘ నేతగా దాదాపు తన జీవితంలో 40 సంవత్సరాలు పేదల కోసం, కార్మిక వర్గం కోసం అంకితం చేసిన సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి, ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షుడు పివిఆర్ చౌదరి జీవితం ధన్యమైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇటీవల హఠాత్ మరణం పొందిన టీవీఆర్ చౌదరి సంతాప సభ ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం సిపిఐ ఒంగోలు నగర సమితి, ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా పివిఆర్ చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) మాట్లాడుతూ తన జీవించిన చివరి రోజు వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేసిన వ్యక్తి పివిఆర్ చౌదరి అన్నారు. చౌదరి సిపిఐ నాయకుడిగా కాకుండా తన కుటుంబ సభ్యుడిగా పెరిగారన్నారు. చౌదరి మరణిస్తే తన కొడుకు మరణించినంత బాధ కలిగిందన్నారు. చౌదరి మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యానని కన్నీటి పర్యాతమయ్యారు. చౌదరి మరణానికి తన సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలన్నా, కార్మిక సంఘాల కార్యక్రమాలను పివిఆర్ చౌదరి ముందుండేవారన్నారు. అన్ని కార్యక్రమాలు తన భుజస్కందాలపై తీసుకొని పనిచేసేవారన్నారు. అతను చనిపోయే ముందు రోజు కూడా విజయవాడ వరద బాధితుల కోసం ప్రకాశం జిల్లాలో వసూలు చేసిన వస్తువులను నగదును పంపిణీ చేసేందుకు విజయవాడ వచ్చారన్నారు. విజయవాడలో వస్తువుల పంపిణీ అనంతరం విజయవాడలో పని చేసే ప్రకాశం జిల్లా వాసులు కలిసేందుకు వెళ్లారని, అక్కడి వాడిని అందరినీ పేరుపేరునా పలకరించారని గుర్తు చేసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పివిఆర్ చౌదరి అన్నివేళలా ప్రజల కోసం అందుబాటులో ఉండేవారన్నారు. చౌదరిలేని లోటు సిపిఐ పార్టీకి, అలాగే ఏఐటియుసికి తీర్చలేనిది ఉన్నారు. చౌదరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గ మనసులలో నిలిచిపోయిన వ్యక్తి పి వి ఆర్ చౌదరి అన్నారు. అన్ని కమ్యూనిస్టు పార్టీలో కలవాలని, అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి




పోరాటాలు చేయాలని నిత్యం కోరుకునేవాడు అన్నారు. పివిఆర్ చౌదరి లేని లోటు కార్మిక వర్గానికి తీర్చలేనిది అన్నారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ మంచి స్నేహితుడిని కోల్పోయానన్నారు. పివిఆర్ చౌదరి తేరికే చౌదరి తప్ప పేదల మనిషి అన్నారు. ఏ సమస్య తన వద్దకు వచ్చిన ప్రశాంతంగా ఆలోచించి ఉత్తమ పరిష్కారం చూపేవారు అన్నారు. రోడ్డుపై ఎవరు ఎదురు వచ్చినా పేరుతో అందరినీ పలకరించటం చౌదరిలోని గొప్ప నైజం అన్నారు. ఇటువంటి స్నేహితుడు ని కోల్పోవడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిజం పత్రిక సంపాదకులు ఎం సి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పివిఆర్ చౌదరి మంచి కమ్యూనిస్టు అని, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎన్టీఆర్ కళాపరిష అధ్యక్షుడు ఈదర హరిబాబు మాట్లాడుతూ నల్లూరి వెంకటేశ్వర్లు అన్న తర్వాత అంటూ గౌరవాన్ని ఇచ్చే వ్యక్తి పివిఆర్ చౌదరి అన్నారు. కార్మిక ఉద్యమాల సందర్భంగా పి వీఎస్ చౌదరి కార్మిక జెండాను భుజాన పెట్టుకొని నాయకత్వం చేసే తీరు చూస్తుంటే ముచ్చట వేసేది అన్నారు. చౌదరి మృతి పేద వర్గాలకు తీర్చలేని లోటు అన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి స్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల దారిలో వేరు వేరు మార్గాలలో తాము పయనిస్తున్నప్పటికీ పోరాటాల పట్ల పివిఆర్ చౌదరి ఆలోచన తీరు చూస్తే ముచ్చటేసేది అన్నారు. పివిఆర్ చౌదరి లేని లోటు వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ అనగానే తమకు ముందుగా గుర్తు వచ్చేది పివిఆర్ చౌదరి అన్నారు.

కార్మిక పోరాటాలలో ముందుగా తమకు కనిపించే వ్యక్తి కూడా పివిఆర్ చౌదరి అన్నారు. ఆయన లేని లోటు కమ్యూనిస్టు ఉద్యమానికి తీర్చలేనిది అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పివిఆర్ చౌదరితో మంచి సంబంధాలు ఉండేవి అన్నారు.విద్యార్థిగా, యువజన నేతగా, కళాకారుడిగా, కార్మిక ఉద్యమ నాయకుడిగా, సిపిఐ నాయకుడిగా పివిఆర్ చౌదరి పనిచేసిన తీరు అద్వితీయమైనది అన్నారు. ఆయన లోటు వామపక్ష ఉద్యమానికి తీర్చలేనిది అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై, రైతాంగ వర్గంపై ఉక్కు పాదం మోపుతున్న నీటి తరుణంలో పివిఆర్ చౌదరి వంటి వామపక్ష పోరాటయోధుడు లేకపోవటం తీర్చలేనిదన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు పివిఆర్ చౌదరి అన్నారు. ప్రతి ఉద్యమంలో చౌదరి ముందు వరుసలో ఉండేవారన్నారు. కార్మిక వర్గ, రైతాంగ ఉమ్మడి ఉద్యమాలలో చౌదరి పనితీరు చూసి ముచ్చట వేసేది అన్నారు. ఆన్లైన్లో టు రైతాంగ ఉద్యమాలకు తీర్చలేనిది అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ చిరకాల మిత్రుని కోల్పోయాను అన్నారు. సిపిఐ కార్యాలయాన్ని తన ఇంటిగా మార్చుకొని సమస్యలతో వచ్చిన పేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారన్నారు. చౌదరి మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పివిఆర్ చౌదరి అంటే కొత్తకోట వెంకటేశ్వర్లు, కొత్తకోట వెంకటేశ్వర్లు అంటే టీవీఎస్ చౌదరి అన్న తీరుగా తమ ఇద్దరం కలిసి పని చేశామన్నారు. చౌదరి మృతి తనను కలచివేసింది అన్నారు.

అతడు లేడు అనే నిజాన్ని తట్టుకోలేకపోతున్నానని కన్నీటి పర్యంతమయ్యారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు సావళి సుధాకర్ రావు, హమాలి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కందుకూరి సుభాన్ నాయుడు, టిడిపి నాయకుడు వై వి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, టి.అరుణ, ఏఐటియుసి నగర అధ్యక్షులు కే అంజయ్య, సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజిబాబు, ఏఐటిసి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, భూదూరి హరికృష్ణ, విశాలాంధ్ర జిల్లా బ్యూరో ఏ సురేష్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకయ్య తదితరులు పివిఆర్ చౌదరి మృతికి నివాళులర్పించి మాట్లాడారు.

## జనసేనలోకి రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్




చేరనున్నట్లు తెలిపామన్నారు. దానికి సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్ ఈ నెల 26వ తేదీన పార్టీలో చేరేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, రాజకీయ పరిణితి, దయా గుణం నచ్చి తన కార్యకర్తలతో పార్టీలో చేరేందుకు సంసిద్ధమవుతున్నట్టు రవిశంకర్ పేర్కొన్నారు. జిల్లాలో పవన్ కళ్యాణ్ ఆసియాలనుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అధిష్టానం ఇచ్చే బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా అధికారులు







అధ్యక్షులు నాగిశెట్టి మోహన్ దాస్, పలువురు సీనియర్ న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలోని వివిధ తరహా పెండింగ్ కేసులు, వాటి సత్వర పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ప్రిన్సిపల్ జడ్జి, కలెక్టర్, ఎస్పీలతో జస్టిస్ ఎన్. వెంకటేశ్వర్లు చర్చించారు.

## బాలినేనిని కలిసి మద్దతు తెలిపిన ఎంఎన్ రెడ్డి

స్పందించిన బాలినేని అందరం కలిసికట్టుగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడిచి పార్టీకి అధినేతకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువద్దామని తెలిపారు. అనంతరం ఎమ్ఎన్ రెడ్డి బాలినేనిని శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్వర్, క్రాంతి, సత్య, శ్రీనివాసరెడ్డి, కళ్ళు గురవయ్య, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తికి ప్రత్యేక కార్యక్రమం




ఇసుకకు ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, లబ్ధిదారులతో మాట్లాడాలని ఇళ్లతోపాటు మరుగుదొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి కి ఉపాధి హామీ పథకం కింద 90 రోజులు పని దినాలను కేటాయించడం జరిగిందని దీన్ని వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి వారం గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ మాధురి, డిపిఓ ఉషారాణి, డిఆర్డిఏ, మెప్మా పిడిలు వసుంధర, రవి కుమార్, మైన్స్ డిడి జగన్నాధరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజలి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాలినేనితో కలిసి పనిచేయలేం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

ఒంగోలు నగరంలో రాజకీయ రగడ చోటు చేసుకుంది,ఇటీవల వైసిపి పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని గత రెండు రోజుల క్రితం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలసిన నేపథ్యంలో ఒంగోలు పట్టణం నందు ఆయన అభిమానులు మెగా కుటుంబం సభ్యులతో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్,ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని చర్చి సెంటర్ నందు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తమ అభిమాన నేత ఫోటును చిన్నది చేసి తమ పార్టీని కించపరిచారంటూ ఆందోళనకు దిగారు. దీంతో చర్చి సెంటర్ నందు వెలసిన ఫ్లెక్సీని మున్సిపల్ సిబ్బంది అక్కడ నుంచి తొలగించారు. అనంతరం పలువురు దామచర్ల అభిమానులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. తమ అధినేతతో సంప్రదింపులు జరపకుండా బాలినేనినీ పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తారు అంటూ ప్రశ్నించారు. రాష్ట్రం మొత్తం జనసేనతో పొత్తుతో నడిచిన ఒంగోలులో మాత్రం కలసి పని చేసేది లేదు అంటూ తెగేసి చెప్పారు. గత ఐదేళ్ల వైసిపి లో ఉండి తెలుగుదేశం పార్టీ నాయకులను,కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసి అక్రమ కేసులు బనాయించిన వ్యక్తి బాలినేని అని ఆరోపించారు. అటువంటి వ్యక్తితో కలసి తాము ,తమ పార్టీ శ్రేణులు కలసి పని చేయలేమని తేల్చి చెప్పారు. మొత్తంగా బాలినేని జనసేన లోకి రాకతో ప్రకాశం జిల్లా ఒంగోలు నందు రాజకీయ రగడ మొదలైంది.

## చోరీకి గురైన ఐదు బైక్‌లు స్వాధీనం

### మీడియా సమావేశంలో డీఎస్పీ నాగరాజు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)

మార్కాపురం డివిజన్లో పలు ప్రాంతాల్లో చోరీకి గురైన ద్విచక్రవాహనాలను గుర్తించినట్లు మార్కాపుం ఎస్డీపీవో యు నాగరాజు తెలిపారు. శనివారం మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదుబాబు, పీఎస్ఐ రాజమోహన్ నేతృత్వంలో బృందాలుగా ఏర్పడి నిందితుల వద్ద నుంచి రూ.3.60 లక్షల విలువ చేసే ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించడంలో పురోగతి చూపిన సీఐ సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదుబాబు, పీఎస్ఐ రాజమోహన్‌రావు, కానిస్టేబుళ్లు వీరభద్రుడు, షేక్ షరీఫ్, కోటి, నాయక్‌లను అభినందించి రివార్డులు అందజేశారు.

## దరిమడుగులో 'ఇది మంచి ప్రభుత్వం'

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)



మార్కాపురం మండలం దరిమడుగు గ్రామ పంచాయతీలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కూటమి ప్రభుత్వం నాయకులు ఇంటింటికి తిరిగి 'ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజుల రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఊరువాడ రాష్ట్రం మొత్తం జరుగుతుందని కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల కే నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. పెన్షన్ ఒకేసారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7వేల రూపాయలు పెన్షన్ అందజేశారని ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నాయని విజయవాడ వరద ముప్పుతో అల్లాడుతున్న ముంపు బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని వారిని రక్షించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అండగా నిలిచారు. పేద ప్రజల కోసం ఆకలి తీర్చాలి అనే లక్ష్యంతో ఐదు రూపాయలకే భోజనం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని చూసించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పోతులూరి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది కరీముల్లా, మహేష్, రాధాకృష్ణ సాయి, మహిళా పోలీస్ లక్ష్మి డీలర్ గంగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, నాగార్జున, జనసేన నాయకులు చిన్న కాశీంలు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు చేయించిన నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)

పట్టణంలోని స్థానిక దోర్నాల బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు అధ్యక్షతన, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరా రావు పర్యవేక్షణలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం యువతీ, యువకులు ముందుకు వచ్చి భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్దే కాకుండా బిజెపి దేశం కోసం దేశ భద్రత కోసం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. యువతీ, యువకులు సైతం భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకొని దేశం కోసం పాటు పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ టి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ లింగాల నాగరాజు, మండల కార్యదర్శి యోగి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలి

## బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఈ రోజు ఒంగోలు చర్చ్ సెంటర్ దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భముగా వైసీ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల ఆరాధ్య దైవంగా కొలిచే కలియుగ దైవం తిరుమలలో కొలువు తీరిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం ముఖ్యముగా లడ్డూ తయారీలో గొడ్డు క్రొవ్వు. పంది కొవ్వు. చాప ఆయిల్ లను వాడి కోట్లాది మంది హిందువుల మనోభావాలను గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం దెబ్బ తీసిందన్నారు. సహజముగా స్వచ్ఛమైన ఆవు నెయ్యి కిలో 1000 రూపాయలు కు మార్కెట్లో దొరుకుతుంది. కానీ కమిషన్లకు కక్కుర్తి పడిన ఆ నాటి టీటీడీ బోర్డు చైర్మన్ లు కాంట్రాక్టర్ల తో కుమ్మక్కై కిలో 320 రూపాయలకి సప్లై చేస్తానన్న కాంట్రాక్టర్ లకు కట్ట బెట్టారు. రూ.320లు ఏ విధముగా గిట్టుబాటు అవుతుంది అని ఆయన ప్రశ్నించారు. గిట్టుబాటు కాదు కనుకనే వాళ్ళు కల్తీ చేసి తిరుమలకు పంపిస్తున్నారు. తిరుమలలో లడ్డూ తయారీపై దేశ వ్యాప్తంగా చర్చ జరుతుంది కనుక తిరుపతి పవిత్రత దెబ్బ తిన్నది కనుకే దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. గత 5 సంవత్సరముల నుండి టీటీడీ బోర్డులో జరుగుతున్న అవినీతి బయటకు రావాలంటే కేంద్ర ప్రభుత్వము చొరవ చూపి సీబీఐ ఎంక్వయిరీ తక్షణమే వేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లడ్డూ తయారీలో కల్తీకి కారకులైన ఆ నాటి టీటీడీ బోర్డు చైర్మన్ లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డిలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ లడ్డు తయారీపై జగన్ మోహన్‌రెడ్డి స్పందన చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. లడ్డూ తయారీలో ఎలాంటి లోపాలు లేవని చంద్రబాబునాయుడు మీద నెట్టి తప్పించుకుందాము అంటే కుదరదని, నీ ఐదేళ్ళ పాలనలో జరిగిన అవినీతి, అరాచకాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని, చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం 100 రోజులలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎన్డీయే కూటమిని విచ్ఛిన్నం చేయాలనే ఉద్దేశంతోనే నీ బంధువైన బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి వాళ్ళను తెలివిగా కూటమి పార్టీలలోకి పంపుతున్నావని ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమేనని విమర్శించారు . రాష్ట్ర ప్రజలకు చంద్రబాబునాయుడు చక్కటి పరిపాలనను అందిస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి నీకు హిందూ దేవుళ్ళ మీద హిందూ గుళ్ళ మీద నమ్మకం లేదన్నారు. రాష్ట్రములో నీ ఐదు సంవత్సరాల రాక్షస పాలనలో ఎన్నో గుళ్ళు, విగ్రహాలు ధ్వంసం చేసావు. నీకు దమ్ముంటే చెప్పు నీవు నీ సతీమణితో ఎప్పుడైనా హిందూ దేవాలయాలకు వెళ్లిన దాఖలాలు ఉంటే చెప్పు. జగన్ మోహన్ రెడ్డికి తెలిసే ఈ కల్తీ లడ్డూల తయారీ జరిగిందని విమర్శించారు. తిరుమలలో అన్య మతస్త ఉద్యోగులను తొలగించాలని, కొండ పైన అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ సీతారామయ్య, బిద్దులూరి ఆంజనేయులు, కటారి సుధాకర్ యాదవ్, గుఱ్ఱం రంగనాథ్, గుఱ్ఱం సత్యనారాయణ, గుఱ్ఱం శ్రీనివాసరావు, కావూరి వాసు, విజయ్ మోడీ, వీర బ్రహ్మ చారీ. వీరభద్రా చారీ , మధు యాదవ్, కిలారు రవి యాదవ్, ఆంజనేయులు, ఉమ్మిడిసెట్టు నాగేశ్వరరావు, తిరుమల. ఈమని బలరాం, సోమా సుబ్బారావు, వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, పెరుమాళ్ళు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం'





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలన వంద రోజులు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు నగరంలోని 27వ డివిజన్ నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలపై కరపత్రంను డివిజన్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో పప్పు శ్రీనివాసరావు, పావూరి వెంకటేశ్వర రెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకటో తేదీనే ఇంటింటికి వచ్చి పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుది





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వ ప్రజా పరిపాలన 100 రోజులు పూర్తయిన శుభ తరుణంలో ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే, దామాచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు ఈ రోజు ఒంగోలు నగరంలోని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, 35 డివిజన్ 95 బూత్‌లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి రూ.3,000ల పెన్షన్ను రూ.4,000లు చేసి ఒకటో తేదీని ఇంటింటికి వచ్చి పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. పేదోళ్ల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లో తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుది. ఇంకా కూడా ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటాం. పేదల ఆకలి తీర్చే అందుకే 5 రూపాయలు అన్నా క్యాంటీన్లు ప్రారంభించనున్నారని, విజయవాడను వరదలు ముంచివెత్తిన 74 ఏళ్ళ వయసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కష్టపడిన తీరును ప్రపంచమంతా ప్రశంసించింది, అని ప్రజలకు కరపత్రాలను, అందజేసి, ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు వివరించాం. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఐ సుబ్బారావును కలిసిన జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 21)**

నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన పి సుబ్బారావును శనివారం సాయంత్రం తన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఐ పి సుబ్బారావును ఆయన కోరారు.

# హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 21)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " మీకు తెలుసా? కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సును సూళ్లూరుపేటలోని శ్రీ సత్యం జూనియర్ కాలేజి నందు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ కె బాలాజి మాట్లాడుతూ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, ఏఆర్‌టి మందులు, ఏపి శాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ అయిన పి గిరి రెడ్డి, నవజీవన్, ప్రాజెక్ట్ మేనేజర్ కె బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు కె మంజుల, టి నందిని, ఎ.యన్.యమ్ జి హరిత, పిఇటిలు ఎ మరియమ్మ, యల్ శిరీష , కె రేవతి, యన్. రేవతి , ఆర్ ఉమ, కె శ్రీవల్లిక, 70 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అనంతరం రాఘవయ్య పేట ఏరియాలో కూడా అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 75 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 23 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి హరిత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్స్‌ను పంపిణీ చేసిన డాక్టర్ పిచ్చయ్య



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 21)**

పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ఖర్చు చేస్తు పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. దీంట్లో భాగంగానే గిద్దలూరు నియోజకవర్గంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల- గిద్దలూరు, మండల ప్రాథమికోన్నత పాఠశాల- అంబవరము , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)- బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)- బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- ముండ్లపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- కృష్ణంశెట్టి పల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-అనుముల వీడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- యడవల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయుటకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను శనివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా దాత పిచ్చయ్య డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకో వాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. మెటీరియల్స్ ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి నారాయణ, గంటా ప్రసాద్, శివకుమార్, పోలయ్య వెంకటేశ్వర రెడ్డి, విల్సన్, రబియ, హుస్సేన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు. పాఠశాల విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# మార్కాపురం 33వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 21)**

మార్కాపురం మెమ్మల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు 33వ వార్డులో కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కూటమి ప్రభుత్వం నాయకులు వార్డులో ఇంటింటికి తిరిగి 'ఇది మంచి ప్రభుత్వం" అనేకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఊరువాడ రాష్ట్రం మొత్తం జరుగుతుందని కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల కే నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ బర్తికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పెన్షన్ ఒకే సారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7వేల రూపాయలు పెన్షన్ అందజే శారని ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడుతున్నాయని విజయవాడ వరద ముప్పుతో అల్లాడుతున్న ముంపు బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని వారిని రక్షించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అండగా నిలిచారు. పేద ప్రజల కోసం ఆకలి తీర్చాలి అనే లక్ష్యంతో ఐదు రూపాయలకే భోజనం, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ రావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు మౌలాలి, బొంతల సత్యనారాయణ, పటాన్ ఖాన్, సాధుల యోగి రెడ్డి, చౌదరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ బాదురయ్య, మర్రి కొండలు, చిలకపాటి లింగమయ్య, వార్డులోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంభం పట్టణంలో ఇది మంచి ప్రభుత్వం



**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 21)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కంభం పట్టణం చౌక్ సెంటర్‌లో ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజుల పాలనలో ప్రజలకు ప్రభుత్వం అందించిన పతకాలు వివరిస్తూ ఇలాంటి మంచి ప్రభుత్వం రావడం మన అదృష్టమని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తుందని ప్రజలకు వివరించిన కంభం ఏడో వార్డు మెంబర్, ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ అత్తర్ హుస్సేన్ దాదా పాల్గొన్నారు.

# చెరువుకొమ్ముపాలెం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని చెరువుకొమ్ముపాలెం పరిధిలో"ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె.వెంకటేశ్వరరావు, నగర పాలక సంస్థ మేయర్‌తో కలిసి పాల్గొన్నారు. మొదటగా కమీషనర్ వెంకటేశ్వరరావు చెరువుకొమ్ముపాలెం సచివాలయ పరిధిలో మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరుగుతున్నా 'ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తమ 100 రోజుల పాలనలో ప్రజలకు చేసిన పనులను సచివాలయ సిబ్బంది ద్వారా వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లివారికీ ప్రభుత్వం అందించిన పాంప్లెట్‌ను అందించి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించిన తరువాత వారి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కెర్‌ని అతికించాలి అని చెప్పారు. అనంతరం మేయర్ గంగాడ, డివిజన్ నాయకులూ, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలను వారి ఇంటి వద్దకు వెళ్లి వారికీ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులలో చేసిన మంచి పనులను వివరించి స్టికెర్స్‌ని అతికించారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ ఒకటి, రెండు సచివాలయ పరిధిలో ప్రజలు తమ ప్రాంతాలలో ఉన్న కాలువలను చాలా రోజులుగా శుభ్రపరచటం లేదని కమిషనర్‌కి దృష్టికి తీసుకొని రాగా దీనికి స్పందించిన కమిషనర్ డివిజన్లో కాలువలను శుభ్రపరచకుండా అపరిశుభ్రంగా ఉంచినందుకు సంబంధిత సచివాలయ శానిటేషన్ సెక్రటరీలకు నోటీసులు ఇచ్చారు. డివిజన్ శానిటేషన్ మేస్త్రీని ఇంకొకసారి ఇలాంటి ఫిర్యాదు అందిన యెడల విధుల నుంచి తొలగించగలమని హెచ్చరించారు. అలానే ఈరోజు సాయంత్రానికల్లా డివిజన్లోని కాలువలను పూర్తిగా శుభ్రపరిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్‌కి, శానిటేషన్ సూపర్వైజర్‌కి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, 18వ, 5 డివిజన్ డివిజన్ టిడిపి అధ్యక్షులు పెంద్యాల రోశయ్య, ఆవుల శ్రీనివాస్, బండారు మదన్, ఆయా డివిజన్లో ఇతర నాయకులు, నగరపాలక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరాఫత్ నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 21)

కంభం పట్టణం కందులాపురం రోడ్డు అరాఫత్ నగర్ లో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు కరిపించి కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో చేసిన కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో వీఆర్ ఓ అర్జీవీ ప్రసాదుతో పాటు కట్టుబడి అబ్దుల్లా, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మొబైల్ వ్యామోహాన్ని విడనాడాలి

### క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలి

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 21)

పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్‌పై ఉన్న వ్యామోహన్ని విడనాడి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ ఉండాలని అన్నారు. మెరుగైన ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహారావు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎనుముల కేశవరెడ్డి కజ్జం సైదయ్య వజ్రం నాయక్ మదిగప్ప చిన్న వెంకటరామిరెడ్డి రామా టాకీస్ జానీ నాగూర్ భాష మంజుల అంజి ఎండిఓ సరోజినీ దేవి ఎంఈఓ అల్లి సురేష్ ప్రధానోపాధ్యాయులు రామారావు పిడి జాన్ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలిరెడ్డిపాలెంలో పౌష్టికాహార వారోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 21)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం పోలిరెడ్డి పాలెం గ్రామంలో శనివారం పౌష్టి ఆహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు . అంగన్వాడి స్కూల్ దగ్గర సిడిపిఓ శారదామాంబ సూపర్వైజర్ హేమలతమ్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పోషక విలువ కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. దీని ద్వారా బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తితో పాటు మంచి శక్తి ఉంటుందన్నారు . గ్రామీణ ప్రాంతాలలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారదా మాంబ, సూపర్వైజర్ హేమలతమ్మ, మహిళా పోలీస్ స్రవంతి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ జన్మ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో గురజాడ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖ అధ్యక్షులు పి యామిని అమ్మాజీ ఆహ్వానం పలుకగా, ఇన్చార్జి ప్రిన్సిపల్ డి అనంతలక్ష్మి మేడం అధ్యక్షత వహించారు. విద్యార్థులకు గురజాడ గే యాలపన పోటీలు నిర్వహింపబడ్డాయి. ఫస్ట్ బి ఎ విద్యార్థులు పూజిత, ఏమి మాలు ప్రథమ బహుమతిని పొందారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది. గురజాడ జీవిత సాహితి విశేషాలు ఈ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరింపబడ్డాయి. ఈ కార్యక్రమంలో అక్కడ మీకు కౌన్సిల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి , కంప్యూటర్ అధ్యాపకులు యు.సరళ, వై. సుష్మ, ఆంగ్ల శాఖధిపతి ఎం సుధారాణి , లిటరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ. రాజ్యలక్ష్మి , జేకేసి మెంటర్ జె. ఎన్. సురేష్, తదితర అధ్యాపక , అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు పాలన

### ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, కావలి, సెప్టెంబర్ 21)



అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం చెన్నూరు మేజర్ పంచాయతీలో శనివారం రెండో రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. మండలంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డను అని, అందుకే డిఆర్ ఛానెల్, డిఎం ఛానెల్ ద్వారా పొలాలకు సాగు నీరు అందిస్తానన్నారు. దగదర్తి – బుచ్చి రోడ్డును త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని, అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. దామవరం ఎయిర్ పోర్టు కట్టడం కోసం, భూసేకరణ నిమిత్తం 100 రోజుల్లోనే రూ.96 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. దగదర్తి లో త్వరలో అన్న క్యాంటిన్ రాబోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ఈ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, చెన్నూరు సర్పంచ్ నాయక్, పాపన మల్లికార్జునరెడ్డి, జనసేన నాయకులు వెంకట్ యాదవ్, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## 23న విశాఖ ఉక్కు కాపాడుకునేందుకు ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)



ఈ నెల 23వ తేదీ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ముందు విశాఖ ఉక్కు కాపాడుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక మల్లయ్య లింగం భవన్లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వమే నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని,ఈ నెల 23వ తేదీన కలెక్టర్ వారి కార్యాలయం దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐటియుసి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి, సంయుక్త కిసాన్ మోర్చా, నాయకులు చుండూరి రంగారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు చిట్టిపాటీ వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్ టి యు (న్యూ )నాయకులు సాయి , తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఆరో వార్డులో ఇది మంచి ప్రభుత్వం




(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 21)

పట్టణంలోని 6వ వార్డ్ నందు లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, ముస్లిం మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష ఆధ్వర్యంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ప్రజలకు అందించిన ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి 6 వ వార్డు కన్వీనర్ ముక్కెర కిరణ్, దారా రమేష్, టిపిడబ్ల్యు పొదిలి జనరల్ సెక్రెటరీ ముల్లా రబ్బాని, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, వీరిశెట్టి సురేష్, కొమ్ము సామ్యూల్, కిలారి రమణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌కె మహబూబ్ సాహెబ్



(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, సెప్టెంబర్ 21)

క్యాన్సర్ బాధిత చిన్నారి హాబీబాకు రూ.25,000లు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు టీడీపీ సీనియర్ నాయకులు ఎస్. కె మహబూబ్ సాహెబ్, కుటుంబసభ్యులు. ఈ సందర్భంగా హబీబా కుటుంబ సభ్యులు మహబూబ్ సాహెబ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్థిక బకాయిలు చెల్లించాలి

## ఆపస్ వినతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 21)

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రకాశం జిల్లాలోని కనిగిరి మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దిరిసవంచ, తుమ్మగుంట, చింతలపాలెం, కనిగిరి, లింగారెడ్డి పల్లి, పాతపాడు, కంచర్ల వారి పల్లి పాఠశాలలను సందర్శించడం జరిగింది. పాఠశాలలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎక్కువగా గత సంవత్సర కాలంగా నిలిచిపోయిన పిఎఫ్, ఏపీజిఎల్ఐ, జిఐఎస్ సంపాదిత సే సెలవు, తదితర బకాయిలను సత్వరమే చెల్లించే విధంగా, 12వ పిఆర్సి కాలానికి మధ్యంతర భృతి ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ కోరారు. జిల్లాలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఆ ప్రక్రియను వెంటనే చేపట్టాలని జిల్లా అధ్యక్షులు కె.మల్లికార్జునరావు జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ సందర్భంగా లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే.మాధవ్ శర్మ , యూట్యూబ్ ఛానల్ ద్వారా సైన్స్ పాఠాలు బోధించే అంశాన్ని లక్ష మంది సబ్స్క్రయిబ్ చేసుకున్నందున వారిని ఆపస్ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ కనిగిరి మండల బాధ్యులు కె.రవిశంకర్, డివిజనల్ కార్యదర్శి ఏవి నారాయణ, జిల్లా కోశాధికారి, బివిఎస్ గుణ ప్రసాద్ పాల్గొన్నారు.

# పాఠశాలను వినూత్నంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు

## మేడబలిమి శ్రీనివాస్

## అభినందించిన ఎఏంఓ రమేష్





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 21)

తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా ఎఏంఓ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, మధ్యాహ్న భోజనంను పరిశీలించి రుచిచూశారు మంచి రుచిగా భోజనం అందించిన వంట మనుషులను అభినందించారు, అంతేగాక పాఠశాలను ఉద్యానవనం ల చెట్లతో, వంట కోసం ఏర్పాటు చేసిన ఆకుకూర చెట్లు, కూరగాయల చెట్లను చూసి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ని అభినందించారు. చుట్టూ ప్రహరీ గోడ లేకపోయిన ప్రధానోపాధ్యాయులు స్వతహాగ ముళ్ల కంచెను ఏర్పాటు చేసి మరీ మొక్కలను పెంచటం, విద్యార్థులకు నవోదయ ప్రత్యేక క్లాస్‌లు తీసుకొని మరీ చెప్పటాన్ని ఎఏంఓ అభినందించారు రికార్డులను స్కూల్ ఆవరణను పరిశీలించి చక్కటి వాతావరనం నడుమ పాఠశాలను ఉండేలా కష్టపడుతున్నా ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శ్రీనివాస్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఎస్ఐ కిషోర్ బాబును కలిసిన ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 21)

పామూరు సబ్ ఇన్ స్పెక్టర్ కిషోర్ బాబు ను తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ యారవ శ్రీనివాసులు శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పామూరు మండలంలోని పలు సమస్యలను వారి దృష్టికి యారవ శ్రీనివాసులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ వార్డు సభలు నిర్వహించాలి

## సచివాలయ వార్డ్ అడ్మిన్ సెక్రెటరీలతో నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె.వెంకటేశ్వరావు, శనివారం నగరంలోని అన్ని సచివాలయ వార్డ్ అడ్మిన్ సెక్రెటరీలతో, నగరంలో స్వచ్ఛ హి సేవ, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల గురించి తమ ఛాంబర్ నందు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా ఇంతకుముందు నగరపాలక సంస్థ ఇచ్చిన ఉత్తర్వలు ప్రకారం ప్రతి రోజు తమ తమ సచివాలయ పరిధిలలో కార్యక్రమములు నిర్వహించాలి అని తెలిపారు. అలానే ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 23వ తేదీ సోమవారం ప్రతి ఒకరు కూడా తమ సచివాలయ పరిధిలలో తప్పనిసరిగా వార్డ్ సభలను నిర్వహించాలి అని ఆదేశాలు ఇచ్చారు. ఈ వార్డ్ సభలలో , ప్రజలకు స్వచ్ఛత ఆవశ్యకతను వివరించాలి అని తెలిపారు. అలానే ప్రజలు ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే దుష్ప్రయోజనాలు ని వివరించి, వాటిని వాడి పడేయటం వాళ్ళ అవి కాలువలకు అడ్డుపడి మురుగు నీరు కాలువ వెలుపలి ప్రవహించి అపరిశుభ్ర వాతావరణం ని కలిగిస్తాయి అని ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం నిన్నటి నుంచి ఒంగోలు నగరంలో ఈ నెల 20వ తేదీన ప్రారంభైన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఈ



నెల 26వ తేదీ వరకు జరుగుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అందరు తమ పరిధి లో గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వారికీ వివరించి పంప్లాంట్‌ను వారికీ ఇచ్చి ప్రభుత్వం వారు ఇచ్చిన స్టికర్ ని వారి ఇంటి గోడ మీద వారి యొక్క అనుమతితో అంటించవల సిందిగా తెలిపారు. అలానే ఈ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయా సచివాలయ పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు అందరిని పిలిచి వార్డు సభ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు. ప్రతి రోజు కూడా ఈ కార్యక్రమం గురించి తప్పనిసరిగా జీఎస్‌డబ్ల్యూఎస్ వెబ్‌లో డేటా ని తప్పనిసరిగా అప్లోడ్ చేయాలి అని ఆదేశించారు.ఆ తరువాత ఒంగోలు నగర పాలక సంస్థ కి చెల్లించావలిసిన ఆస్తి పన్నును సంబంధిత ఆర్ఐల సహకారం తో తప్పనిసరిగా వసూలు చేయాలి అని తెలిపారు.



ఇప్పటివరకు ఒంగోలు నగర పాలక సంస్థ కు సుమారు రూ.34 కోట్ల పాత బకాయిలు రావాల్సి ఉన్నాయి అని వాటిని తప్పనిసరిగా వసూలు చేయాలి అని తెలిపారు.ఈ రివ్యూ సమావేశంలో నగర పాలక సంస్థ మేనేజర్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ ఆఫీసర్లు, ఇంకా 70 సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# వైసీపీకి గుడ్ బై

## కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన కార్పొరేటర్లు

## వందలాది మంది కార్యకర్తలతో కోలాహలంగా మారిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసికట్టుగా పనిచేద్దాం

## అందరికీ ఆహ్వానం పలుకుతున్నా రండి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 32, 35 మరియు 41వ డివిజన్ల కార్పొరేటర్లు తాళ్లూరు అవినాష్, యాకసిరి వాసంతి, కువ్వాకొల్లు విజయలక్ష్మి, 35వ డివిజన్ వైసిపి ఇంఛార్జి యాకసిరి శరత్ చంద్ర, 41వ డివిజన్ వైసిపి ఇంఛార్జి కువ్వాకొల్లు బాబ్జి,నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నన్ను నమ్మి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంచి మనస్సు చేసుకొని టీడీపీ లో చేరిన కార్పొరేటర్లను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేద్దాం. అందరికి ఆహ్వానం పలుకుతున్నాను రండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నాకు ఓటు వేయనివారు, నాకువ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి. నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థినికి ఆర్థిక సహాయం

## అందించిన ఎంపి వేమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)

అన్ని దానాలలో విద్యా దానం గొప్పదన్న విషయాన్ని ఆచరణలో అమలు చేసి చూపారు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కొండలరావు కుమార్తె తారక లక్ష్మి భవాని చదువు నిమిత్తం రూ.35,000 ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వం చాటుకున్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న విపిఆర్ స్కూల్‌లో తారక లక్ష్మి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసించింది. ప్రతిభకు ప్రోత్సాహమిచ్చే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు 10 వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన తారక లక్ష్మి భవాని పై చదువుల ఖర్చు తనే భరిస్తానని మాటిచ్చిన నేపథ్యంలో ఆర్థిక సహాయం అందించారు. 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఉచిత విద్య అందించడమే కాకుండా తన కుమార్తె పై చదువులకు ఆర్థిక సహాయం అందించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి తారక లక్ష్మి తండ్రి కొండల రావు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# నేడు తూర్పు నాయుడుపాలెంలో మెగా జాబ్ మేళా

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## హాజరుకానున్న మంత్రులు డాక్టర్ డోలా, గొట్టిపాటి, అనగాని, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టిడిపి ఇన్చార్జిలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా ఈ నెల 22వ తేదీ ఆదివారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపు కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు హాజరవుతారు.

**కార్యక్రమాల వివరాలు :** ఉదయం 10.30 గం.లకు టంగుటూరు మండలం మల్లవరప్పాడులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ చేస్తారు. అనంతరం తూర్పు నాయుడుపాలెంలో సబ్ స్టేషన్ కి శంకుస్థాపన చేస్తారు. తూర్పు నాయుడుపాలెంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం చేస్తారు. తూర్పు నాయుడుపాలెంలో మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపు, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం పై అవగాహన కల్పించిన అంకేపల్లి సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 21)

అంకేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వమని" ప్రజల చేత అనిపించుకుంటుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. వెంకట్రావు అన్నారు. శనివారం అంకేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంకేపల్లి, గంజిపాలెం, సన్నమూరు గ్రామాల్లో గ్రామ సచివాలయ సిబ్బంది హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ద్వారా వారం రోజుల పాటు గ్రామ నాయకులతో ప్రతి ఒక్కరికీ గడప వద్ద వంద రోజుల ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, చిన్నబాబు, వెంకటేష్, జాస్మిన్, అమృత, గ్రామ నాయకులు ముత్తముల వెంకటేశ్వర్లు రెడ్డి , పాలగుండ్ల భాస్కర్ రెడ్డి, బీరం నరసింహ రెడ్డి, పి బలరాంరెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, పంగా శ్రీనివాస్‌రెడ్డి, బీరం రామ నరసయ్య, బీరం శివ, బీరం వెంకట నరసయ్య, పాలుగుండ్ల కిషోర్ రెడ్డి, చింతల ప్రసాద్, సన్నమూరు గ్రామంలో మాకా కోటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీను, పారుమంచాల లక్కులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రయోజనాలే చంద్రబాబు లక్ష్యం



## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా చంద్రబాబు పాలన
## సంకీర్ణ ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సమర్థ పాలన
## చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం సంతోషంగా వుంది
## పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాబ్ మేళా నిర్వహిస్తాం
## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి
## ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)**

అభివృద్ధే లక్ష్యంగా అలసట లేకుండా శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమన్నారు. విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన వేమిరెడ్డి దంపతులకు స్థానిక తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో స్థానిక రామలింగేశ్వర ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందచేశారు. రామతీర్థం గ్రామంలో ఇంటింటికెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రామతీర్థం గ్రామం మత్స్యకార గ్రామం కావడంతో మత్స్యకారుల ప్రయోజనం చేకూర్చే 217 జి ఓ రద్దు గురించి వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం 100 రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అంటించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజావసరాలను గుర్తించి పాలన చేసే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ప్రశంసల వర్షం కురిపించారు. సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి సంపూర్ణ సహకారమందిస్తున్న బిజెపి, జనసేన పార్టీల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులకు 3 నుంచి 4 వేలు దివ్యాంగులకు ఏకంగా 6 వేల వరకు పెన్షన్ పెంచి పేదల పక్షపాతి అని చాటుకున్నారన్నారు. ప్రజలకు చేతనైనంత సేవ చేసేందుకే తాను ఎంపి తన సతీమణి ఎమ్మెల్యే అయ్యామన్నారు. పేదల కోసం తమ ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 930 మంది కోవూరు ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. 74 ఏళ్ళ వయసులో చంద్రబాబు నాయుడు అలుపు సొలుపూ లేకుండా పని చేయడం చూస్తుంటే ఆయన మనిషా మిషనా అన్న సందేహమొస్తుందన్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధిచి కేంద్ర మంత్రులను కలిసే పని పై ఢిల్లీ పర్యటనకు వచ్చినప్పుడు సమయానికి భోజనం కూడా చేయకుండా తిరిగే ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు అన్నారు. సమస్యలొస్తే పారిపోకుండా ఎదురొడ్డి పోరాడే చంద్రబాబు నాయుడు విజయవాడ వరదల సందర్భంగా చూశానని సమర్థులైన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు వృద్ధులకు రూ.7 వేలు పెన్షన్ యిచ్చి సంక్షేమంతో పాలన ప్రారంభించారన్నారు. గృహ నిర్మాణానికి రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం పెంచడంతో పాటు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇచ్చేలా నిర్ణయం తీసుకొని పేద ప్రజల పక్షపాత ప్రభుత్వమని చాటి చెప్పారన్నారు. అక్క చెల్లెమ్మలు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే దిశగా ఇప్పటికే 1489 కొత్త బస్సుల కొనుగోలు చేయడం జరిగిందని త్వరలోనే ఈ కార్యక్రమం ప్రారంభించబోతున్నామన్నారు. దీపావళి నాటికి ఉచిత సిలెండర్లు అందచేస్తామన్నారు. ఇసుక దోపిడీని అరికట్టి ఉచితంగా ఇసుక అందించేందుకు పారదర్శకతకై ఆన్ లైన్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టారన్నారు. గతంలో పట్టించుకోని రహదారుల మరమ్మతులకై రూ.290 కోట్లు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లు విడుదల రాష్టంలో చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి కోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయవచ్చన్నారు. స్క్రీనింగ్ సందర్భంగా ఎవరికైన క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయితే తిరుపతి స్విమ్స్‌లో ఆరోగ్యశ్రీ, టిటిడి ప్రాణదాన పథకం ద్వారా ఉచిత వైద్య సహాయం పొందవచ్చన్నారు. వంద రోజుల్లో 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు అండగా నిలువాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఆవుల వాసు, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, రామతీర్థం సర్పంచ్ సుప్రజ, స్థానిక నాయకులు గోపి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు 37వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాలనుసారం, ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈరోజు 37వ డివిజన్ లోనే 81వ బూతు నందు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మేడికొండ మోహన్ రావు, యూనిట్ ఇంచార్జ్ ఆలా నరసింహారావు, 81వ బూత్ ఇంచార్జ్ నిడమానూరి పావని, 80వ బూతు ఇంచార్జి అజయ్ బాబు, 86వ బూత్ ఇంచార్జ్ పోటు పద్మావతి, 88వ ఇంచార్జ్ బెజవాడ మురళీకృష్ణ, 37, 53వ డివిజన్‌లోని సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## పడుగుపాడు టిడిపి సీనియర్ నాయకుడు

### డి శిన ను పరామర్శించిన చేజర్ల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)**

ఇటీవల ప్రమాదానికి గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పడుగుపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డి శిన ను పడుగుపాడులోని వారి నివాసంలో శనివారం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రామారావు, ఇంటురు విజయ్,ఇందుపూరు మురళీ కృష్ణరెడ్డి, గొర్రెపాటి నరసింహ, వినుకోట రాఖి, మహ్మద్, వహీద్, ఫైరోజ్, రియాజ్, యాకసిరి, లోక్‌సాయి, పచ్చా రాము, సాయి, శీనయ్య, తదితరులు ఉన్నారు.

## శ్రీ వారాహి మహాయాగానికి హాజరు కావాలని జనసేన కిషోర్ గునుకులకు ఆహ్వానం




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)**

తిరుపతి నుండి విశాఖపట్నం వరకు జరుగు శ్రీ వారాహి మహా రథయాత్రలో భాగంగా సోమవారం మధ్యాహ్నం వీఆర్సీ మైదానము నందు జరుగు శ్రీ వారాహి మహా యాగంలో పాల్గొన వలసినదిగా జనసేన నాయకులు కిషోర్ గునుకులను కమిటీ సభ్యులు హర్ష, మణికుమార్ రెడ్డి, అంకుశం నాగిశెట్టి, మనోజ్ లు ఆహ్వానించారు. 23 సెప్టెంబరు 2024 వీ ఆర్సీసి గ్రౌండ్స్ నందు ఉచితంగా జరుగు యాగం నందు ప్రజలందరూ పాల్గొని వారాహి అమ్మవారి కృపాకటాక్షములకు పొందవలసినదిగా కిషోర్ పిలుపునిచ్చారు.

## చేజర్ల తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన ఆర్డిఓ



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, సెప్టెంబర్ 21)**

ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారి శనివారం మండల కేంద్రమైన చేజర్ల తహసీల్దార్ కార్యాలయం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె తహసీల్దార్‌తో మాట్లాడుతూ మండలంలోని అసైన్మెంట్ భూములపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)**

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శనివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వ్యర్థాలను మున్సిపల్ మరియు ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అనేది ఒక గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య పరంగా చెత్తరహిత గ్రామాలుగా, పట్టణాలుగా తీర్చిదిద్దుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజ్. డి సి హెచ్ ఇన్ చార్జ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి. సూపర్ డెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం,డాక్టర్ వెంకటసుబ్బయ్య, సానిటరీ ఇంచార్జ ఇన్స్పెక్టర్ హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, సచివాలయ శానిటరీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 21)**

గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వ పాఠశాలల గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి కబడ్డీ, షటిల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, నేటి పోటీ ప్రపంచంలో క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి, మంచి ఆరోగ్యానికి ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం గెలుపు కోసమే కాకుండా, కలిసి కట్టుగా ఐకమత్యంగా పని చేయాలనే స్ఫూర్తి నింపుతాయని ప్రతి విద్యార్థి క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, క్రీడల్లో ఎల్గొనే ప్రతి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎన్డీయే ప్రభుత్వం యువతీ, యువకులు క్రీడల్లో రాణించేంచుకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, బిల్లా రమేష్, మాజీ కౌన్సిలర్ మండ్ల శ్రీను, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సయ్యద్ రసూల్, అహమ్మద్ బాషా, ఆదాం, మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులురాలు అనురాధ, మండల ఎంఈఓలు జింకా వెంకటేశ్వర్లు, కావడి వెంకటేశ్వర్లు, మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంగరాజు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)
నెల్లూరు జిల్లా వలేటి వారి పాలెం మండలం మాలకొండలో వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం సెక్రెటరీ సంగరాజు సాయి మనోజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## విజిబుల్ పోలీసింగ్ నిర్వహించిన ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 21)
మండలంలోని హాజీపురం క్రాస్ రోడ్ వద్ద హనుమంతునిపాడు ఎస్సై కె. మాధవరావు శనివారం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనికిని చేపట్టారు తప్పని సరిగా వాహన దారులు లైసెన్సు మరియు హెల్మెట్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదు అని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. అనంతరం హనుమంతునిపాడు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ పట్ల , రోడ్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## వైఎస్ఆర్ సీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి,

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన 48వ డివిజన్ మైనారిటీ నాయకులు సిద్దిక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)
నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని 48వ డివిజన్ మైనారిటీ నాయకులు సిద్దిక్ ఆధ్వర్యంలో వైసీపీ ముఖ్య నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నగర నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తామని తెలిపారు.


## వరద బాధితులకు రూ.11,000 ఆర్థిక సాయం

### అందించిన ముటుకుల టిడిపి యువకులు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 21)
ఆంధ్రప్రదేశ్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన అనేకమంది ఎన్నో ఇబ్బందులు పడ్డారు. విజయవాడ మహా నగరాన్ని వరద ముంచేయడంతో అనేకమంది రోడ్డున పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన ప్రజలు అనేక మంది తమ వంతు సహాయం చంద్రబాబు నాయుడుకి అందజేస్తున్నారు ఈ క్రమంలోని ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామపంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన యువకులు 11 వేల రూపాయలను సీఎం చంద్రబాబు నాయుడుకి అందెల ఏపీ సెక్రటేరియట్ అనే అకౌంట్‌కి నగదును బదిలీ చేశారు. ఈ విషయమై గ్రామ ప్రజలు యువకుల్ని అభినందించారు.

# ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఛాంబర్ నందు ఆషా వర్కర్స్ తో సమీక్ష సమావేశం డాక్టర్ సురేష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా 5 అర్జీలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి అందచేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై మాట్లాడుతూ తమ పరిధిలోని అంశాలను వెంటనే పరిక్షరిస్తాము అని మిగిలినవి ప్రభత్వానికి తెలియచేస్తామని వివరించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రము , పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న జిల్లాలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆశా కార్యకర్తల సమస్యలపై సమావేశం నిర్వహిస్తున్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ తమ పరిధిలోని అంశాలను వెంటనే పరిష్కరిస్తామని, మిగిలినవి ప్రభుత్వానికి తెలియజేస్తామని వివరించారు. ఈ సందర్భంగా అశా సంఘ నేతలు మాట్లా డుతూ.. తమకు సంబంధం లేమి పనులను తమతో చేయిస్తున్నారన్నారు. గర్భిణుల వెంట కాన్పులకు ఆరోగ్య కార్యకర్తలు రావాల్సి ఉండగా తమను పంపుతున్నారని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్యకేంద్రము, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిసరాలు శుభ్రం చేయాల్సిన పనులు తమనే చేయాలంటున్నారని.. వీటిని ఆపాలన్నారు. వీటిని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ ఇమ్మునేజేషన్ అధికారి, డాక్టర్ వాణిశ్రీ డి.పి.ఎం.ఓ, సుగుణమ్మ, డి.పి.హెచ్.ఎన్.ఓ,రాజేశ్వరి ఆషా కో - ఆర్డినేటర్ సి.ఐ.టి.యు.నాయకురాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# తెలుగుభాషకు వెలుగుజాడ మహాకవి గురజాడ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)
జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఒంగోలు నందు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) మరియు జిల్లా కేంద్ర గ్రంథాలయం సంయుక్త నిర్వహణలో అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావులి 162 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన స్మృతికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ అంటరానితనం, కన్యాశుల్కం, బాల్య వివాహం వంటి దురాచారాల పైన తన రచనల ద్వారా పోరాటం చేసిన సాహితీ కారులు గురజాడ అప్పారావు అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన డా.నూనె అంకమ్మరావు మాట్లాడుతూ జాతీయ భావాలను గుండె నిండా నింపుకున్న నూత్నభాషా సృష్టకర్త ,నవ్యమార్గ నిర్దేశికుడు,తెలుగుభాష కీర్తి పతాక,సాంఘిక దురాచారాలను,కులవ్యవస్థను చీల్చి చెండాడుతూ మానవతా వాదానికి పెద్దపీట వేసిన దార్శనికుడని, తెలుగు భాషకు వెలుగు జాడ గురజాడ అప్పారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ కాలంతోపాటు కదులుతూ జీవితాన్ని, సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తూ ,భాషలోను,భావంలోను విప్లవాన్ని తన రచనల్లో ప్రతిపాదించిన గురజాడ వారు గొప్ప సంఘసంస్కర్తని ప్రశంసించారు.నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ ప్రసంగిస్తూ తెలుగు నేలను పునీతం చేయటానికి పుట్టిన మహనీయులలో గురజాడ ఒకరని , సమాజంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను తొలగించుటకు, వర్ణవ్యవస్థను రూపుమాపేందుకు తనవంతు కృషి చేశారని కొనియాడారు. కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించే విధంగా ఎన్నటికీ మర్చిపోలేని రీతిలో వ్యవహారిక భాషకు పట్టంకట్టి,"నాది ప్రజల ఉద్యమం దాన్ని ఎవర్నో సంతోష పెట్టడానికి వదులుకోలేను "అని చెప్పిన వారు మహాకవి గురజాడ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు శ్రీమతి బొమ్మల కోటేశ్వరి, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు , గ్రంథాలయ సిబ్బంది , పాఠకులు పాల్గొన్నారు.



# ఒంగోలు 23వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశానుసారం, ఎన్డీయే కూటమి ఏర్పడి 100 రోజులు సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 23వ డివిజన్ 106వ బూతు నందు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన పథకాలను కరపత్రాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , 106 బూత్ ఇంచార్జి మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ బాషా,నియోజకవర్గ మైనారిటీ సెల్ నాయకులు షేక్ మున్వర్ బాషా ,డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్రఫ్ అబ్దుల్లా , సీనియర్ టిడిపి నాయకులు కుంచపు హనుమంతరావు, సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.







## సీఐ బీమా నాయక్‌ను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్, యారవ శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 21)
పామూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ భీమా నాయక్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు శనివారం సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పామూరు మండలంలోని పలు సమస్యలను దృష్టికి జనార్దన్ రావు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి యారవ శ్రీనివాసులు, టిడిపి , జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 21)
విజయవాడ వరద బాధితులు సహాయార్థం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కు అద్దంకి మండలం నాగులపాడు గ్రామానికి చెందిన యం దీపిక రూ.10,000, యం శేషగిరిరావు రూ.10,000 విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులను ఆదుకునేందుకు గతంలో లేని విధంగా వచ్చిందంగా ముందుకు వస్తున్న దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జె పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన పెంట్యాల రాంబాబు అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.5,000 చెక్కును అందించారు.పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి రూ.5 వేల రూపాయలు విరాళం అందించి గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.

## పెద పట్టపుపాలెంలో ఇన్ కాయూస్ గ్రీన్ ఇండియా

### ఆధ్వర్యంలో స్వచ్ఛ సాగర్-సురక్ష సాగర్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 21)
మండల పరిధిలోని పెద్ద పట్టపుపాలెం నందు శనివారం మత్స్యకారుల సంక్షేమ సమితి, ఇన్ కాయుష్ గ్రీన్ ఇండియా నేస్ట ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సాగర్ -సురక్షిత సాగర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెద్దపాలెం బీచ్ నందు చెత్త, ప్లాస్టిక్ పర్యావరణ హానికరమైన ఇతర పదార్థాలను ఏరి వేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైనర్ సిఐ శివన్నారాయణ, ఇన్ కాయిస్ ప్రతినిధి సంతోష్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి టి. రవి, మత్స్యకార సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు వాయల వెంకటేశ్వర్లు, వాయిల బాబు కొండూరు మస్తాన్ ,రాయల రమేష్, పంచాయతీ సెక్రెటరీ మాలకొండయ్య, పట్టపు సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటరమణ, ఎస్సై మస్తాన్ షరీఫ్, పంచాయతీ సిబ్బంది, ఫిషర్ సిబ్బంది, మాస్టర్ సలీం, స్కూల్ టీచర్స్, గ్రీన్ ఇండియా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రఘు, వాసు, సోమయ్య ,రామ్మూర్తి అశోక్ నాగరాజు, పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవరాదు

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 21)**

జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువుకున్న పాఠశాలను, విద్య నేర్పిన గురువును మరవకూడదని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఓరుగంటి పురుషోత్తం భార్య క్రీస్తు శేషులు సైదమ్మ జ్ఞాపకార్థం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం 22వతేదీన స్థానిక వాసవి ఆర్యవైశ్య వయో వృద్ధాశ్రమం ఆవరణలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు తెలిపారు. శాంతిరాం మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు కంటి శుక్లము, కంటి పై పొర ఉన్నవారికి పూర్తి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని అన్నారు. కంటి శుక్లాం ఆపరేషన్ కొరకు వచ్చే రోగులు ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, తప్పనిసరిగా తీసుకుని రావాలని కోరారు. వివరాలకు9849065882 సెల్ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఎంపీడీవో సరోజినీ దేవి, దేశం పార్టీ నేతలు కజ్జం సైదయ్య, వై కేశవరెడ్డి, రామా టాకీస్ జానీ,వజ్రం నాయక్,రీజన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు, వాసవి క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకటనాగేశ్వరావు, కార్యదర్శి పందిరి నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజ్ కుమార్, కోశాధికారి చుండూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా బైక్ నడపవద్దు

### ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ఐ కె అంకమ్మ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 21)**

మండల కేంద్రమైన ఉలవపాడు పట్టణంలో నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఎస్ఐ కె.అంకమ్మ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అందరూ హెల్మెట్లు ధరించి ప్రజల్లో అవగాహన కల్పించి వారిని చైతన్య పరచడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఊరి చివర వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె .అంకమ్మ మాట్లాడుతూ ప్రతిరోజు రోడ్డు ప్రమాదంలో చాలా ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుంది. ఈ ప్రమాదాల్లో ఎక్కువగా చనిపోతున్న వారిలో బైక్ రైడర్స్ మరి ముఖ్యంగా హెల్మెట్ లేకపోవడం వలన తాగి బండి నడపడం వలన ఈ ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. కావున ప్రజలందరికి పోలీస్ వారి తరఫునుండి విజ్ఞప్తి చేసుకునేది ఏమిటంటే హెల్మెట్ లేకుండా బైక్ రైడింగ్ చేయవద్దు మద్యం సేవించి బైక్ రైడింగ్ చేయవద్దు అదేవిధంగా కారులో వెళ్లేటప్పుడు కచ్చితంగా సీట్ బెల్టు ధరించి వలసిందిగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె అంకమ్మ, పోలీస్ ఇబ్బంది, పాల్గొన్నారు.


# జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవరాదు

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 21)**

జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువుకున్న పాఠశాలను, విద్య నేర్పిన గురువును మరవకూడదని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఓరుగంటి పురుషోత్తం భార్య క్రీస్తు శేషులు సైదమ్మ జ్ఞాపకార్థం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం 22వతేదీన స్థానిక వాసవి ఆర్యవైశ్య వయో వృద్ధాశ్రమం ఆవరణలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు తెలిపారు. శాంతిరాం మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు కంటి శుక్లము, కంటి పై పొర ఉన్నవారికి పూర్తి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని అన్నారు. కంటి శుక్లాం ఆపరేషన్ కొరకు వచ్చే రోగులు ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, తప్పనిసరిగా తీసుకుని రావాలని కోరారు. వివరాలకు9849065882 సెల్ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఎంపీడీవో సరోజినీ దేవి, దేశం పార్టీ నేతలు కజ్జం సైదయ్య, వై కేశవరెడ్డి, రామా టాకీస్ జానీ,వజ్రం నాయక్,రీజన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు, వాసవి క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకటనాగేశ్వరావు, కార్యదర్శి పందిరి నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజ్ కుమార్, కోశాధికారి చుండూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


# తుమ్మకుంటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)**

కనిగిరి మండలం తుమ్మగుంట పంచాయితి శ్రీరాంగాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపురం గ్రామంలో 100 రోజుల ఎన్డీఏ కుటమి పరిపాలనా గురించి గ్రామంలో ప్రతి ఇంటి దగ్గరకు వెళ్లి పాంప్లెట్లు ప్రతి ఇంటికి అంటిస్తూ ప్రతి ఒక్కరికి పాంప్లెటు్ల అందిస్తూ కూటమి పరిపాలన గురించి ఇండ్ల రామకృష్ణ, సచివాలయం సిబ్బంది. మరియు టిడిపి నాయకులు గ్రామస్తులకు వివరిస్తూ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి ప్రతి ఒక్కరికి 100 రోజలు ఎన్డీఏ ప్రభుత్వ పరిపాలనా గురించి గ్రామస్థులకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం తిక్కర్లు ప్రతి ఇంటికి అంటిస్తూ వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఇండ్ల రామకృష్ణ, పాలడుగు నాగేశ్వరరావు, నారబోయిన కొండయ్య, కామనబోయిన లక్ష్మయ్య, దేవేండ్ల వెంకటేశ్వర్లు, బత్తుల నరబోయిన్ కొండయ్య, రోశయ్య, వెంకటయ్య, ఈర్లగురవ్పుడు, బాలుడు, చిన్నయ్య, అచ్చయ్య, లక్ష్మయ్య, ఇతరులు పాల్గొన్నారు.

# 24న అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24వ తేదీన ఒంగోలు పట్టణం నందు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కళారూపాల ర్యాలీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బోను దుర్గా తెలియజేశారు, ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు జరిగిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బోను దుర్గా మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా వచ్చిన మొత్తాన్ని విజయవాడ వరద బాధితులకు అందజేస్తామని తెలియజేశారు, సెప్టెంబర్ 24వ తేదీన ఒంగోలు పట్టణంలో కళాకారులచే కళారూపాల ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. కర్నూల్ రోడ్ బైపాస్ వద్ద నుండి అంబేద్కర్ భవనం వరకు ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ భవనం వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శాస్త్రీయ నృత్యం, చింతామణి నాటకం, మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శన, చెక్కభజన, హాస్య సన్నివేశం, డప్పుల నృత్యం, సంగీత విభావరి వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగరంలోని కవులు కళాకారులు, కళాభిమానులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బోను దుర్గా కోరారు. ఈ సమావేశంలో అంగళకుర్తి ప్రసాద్, దేనువకొండ సుబ్బయ్య, అనంతలక్ష్మి, లక్ష్మీ తులసి, తాళ్లూరి శ్రీదేవితో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.







# హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 21)**

జిల్లాలోని కంభం పట్టణంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం నిర్వహించబోతున్న హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. జిల్లాలోని అందరు హిందీ ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులతో పాటు హిందీ అభిమానులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర, జిల్లా హిందీ టీచర్స్ యూనియన్ సంఘ బాధ్యులు హాజరవుతున్నారని తెలిపారు.

# ముండ్లపాడు జూనియర్ కాలేజ్‌లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 21)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ నెల 17 తేదీ నుండి వచ్చే నెల 2 తేదీ వరకు సేవా కార్య క్రమాలు సేవా పక్వడ్ జాతీయ, రాష్ట్ర జిల్లా పార్టీల పిలుపు మేరకు గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో ఉన్న గంజి వీర భద్రయ్య ఎయిడెడ్ జూనియర్ కాలేజీలో మొక్కలు నాటడము జరిగింది. ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ సమతుల్యం, గ్రీనరీ, కాలుష్య నివారణ, సకాలంలో వర్షాలు కురవాలని, తాగు సాగు నీటికి ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాధూళ్ల, యువ నాయకులు కె.కృష్ణ పాల్గొన్నారు.

# మార్కాపురం డీఎస్పీని కలిసిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 21)**

మార్కాపురం నూతన డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యు నాగరాజును శనివారం జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్పీ నాగరాజును కలిసిన పాత్రికేయులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)**

స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నాగరాజును జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజుకు బోకేని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా జర్నలిస్టులు సబ్ డివిజన్ లోని పలు సమస్యలను డీఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్.వి.రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కార్యనిర్వాహకులు వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు అల్లూరెడ్డి, శ్రీనివాస రెడ్డి, మహబూబ్ బాషా, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతః కార్యక్రమంపై అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 21)

మండలంలోని కలుజువ్వలపాడు గ్రామపంచాయతీలో మండలం నెహ్రూ యువ కేంద్రం పిన్ని బోయిన వెంకట కాశయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛతః కార్యక్రమంపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువ కేంద్రం మండల కోఆర్డినేటర్ పిన్ని బోయిన వెంకట కాశయ్య మాట్లాడుతూగ్రామంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు రిక్షాలతో సంచరిస్తుంటారని వారన్నారు ఎక్కడ కూడా చెత్తాచెదారం ఉంచకుండా పారిశుద్ధ్య కార్మికులతో డంపింగ్ యార్డ్ కు చేర్చాలని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకోవాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్న ఎడల సీజనల్‌గా వ్యాపించే వ్యాధులు సోకకుండా ప్రజలు సురక్షితంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ, నెహ్రూ యువ కేంద్రం మండల కో ఆర్డినేటర్ పిన్నిబోయిన వెంకట కాశయ్య, గ్రామ సెక్రెటరీ కాలంగి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తర్లుపాడులో ఇది మంచి ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 21)

మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామ పురవీధులలో రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు అందించిన మంచి కార్యక్రమాలు అయిన అన్న క్యాంటీన్లు, డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ద్.,నిరుద్యోగులకు మెగాడీఎస్సీ, పెంచిన వెయ్యి రూపాయలు వెంటనే పెన్షన్ లబ్ధిదారులకు ఇవ్వడం, ప్రతినెల 1వ తేదీకి ఉద్యోగస్తులకు జీతాలు చెల్లించడం. విజయవాడ వరద బాధితులకు పది రోజులు పాటు నిద్రాహారాలు లేకుండా, వయసుతో నిమిత్తం లేకుండా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం చాలా బాగుంది అంటూ ప్రజల నుండి అభివాదాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కే కాశీశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది బి రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, గోవింద్ భాష, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవాలు

## సూపర్వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)

ఈ నెల 21న కనిగిరి మండలం నల్లారెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రం నందు పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవీఎస్. పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో వివిధ పోషక పదార్థాలను లోగో రూపంలో ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను గూర్చి తెలియ తెలిపారు. కేంద్రంలో ఇచ్చే పదార్థాలతో పాటు చిరుధాన్యాలు ,పప్పు ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం వలన తల్లులు, గర్భిణీలు, పిల్లలు రక్తహీనతకు గురి కాకుండా ఉంటారన్నారు. చిరుధాన్యాలతో వివిధ రకాల వంటలను అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసి చూపించి, వారికి తినిపించడం జరిగింది. సాంప్రదాయ ఆహారాలు, మిల్లెట్ ఆధారిత వంటకాలపై అవగాహన కల్పించిరి. 3-6 సంవత్సరముల పిల్లలను మీ ప్రైమరీ విద్యకు అంగన్వాడీ కేంద్రానికి పంపాలన్నారు. తదుపరి గ్రామలో పోషకాహార ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు ఐ.రాజ్యలక్ష్మి, ఏ.శిరీష హెల్పర్ నారాయణమ్మ గ్రామంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీ వాళ్ళు కేసుల్లో ఇరుక్కున్నారని పెద్దమొత్తంలో కాజేస్తున్నారు

## సైబర్ నేరస్థుల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 21)



విదేశాల్లో లేదా ఇతర రాష్టాల్లో ఉంటున్న మీ వాళ్ళు, అక్కడ ఎదో ఒక నేరంలో ఇరుక్కున్నారని, వారిపై కేసు నమోదు అయ్యిందని సైబర్ నేరగాళ్లు మీకు ఫోన్ చేస్తారు. విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న లేదా ఉద్యోగం చేస్తున్న మీ వాళ్ళ వివరాలు అన్ని కరెక్ట్ గా చెబుతారు. వివిధ డిపార్టుమెంటు వాళ్ళు పంపినట్టు ఉండే ఫేక్ డాకుమెంట్స్ లేదా నోటీసులు మీకు పంపించి, పోలీస్ డిపార్టుమెంటు అధికారుల్లాగా మీతో మాట్లాడుతూ మిమల్ని నమ్మించే ప్రయత్నం చేస్తారు. మీ వాళ్ళు చాల పెద్ద కేసులో ఇరుక్కున్నారు, ఎప్పటికి బయటకి రారని బాగా భయపెడతారు, తరువాత మిమ్మల్ని వీడియో కాల్ లోకి తీసుకోని రకరకాల ప్రశ్నలు అడుగుతూ, మీ పిల్లలకి కాల్ చేయనివ్వకుండా చేస్తారు. వీడియో కాల్ కట్ చేస్తే, మీ వాళ్ళని ఆ నేరంలో నుండి బయటపడేలా చేయడానికి మా నుండి ఏటువంటి సహాయం ఉండదని బెదిరిస్తారు. చివరగా మీ వాళ్ళు ఆ కేసు నుండి నుండి బయటపడేలా చేస్తామని చెప్పి, పెద్ద మొత్తంలో డబ్బుని దోచేస్తారని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. అదే విధంగా మీ పేరు మీద ఫెడెక్స్ కొరియర్ లేదా ఇండియా పోస్ట్ ఆఫీస్ నుండి పార్సెల్ వచ్చింది , దాంట్లో డ్రగ్స్ , ఫేక్ పాస్ పోర్ట్ లు ఉన్నాయి అని మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని కాల్ చేసిన అటువంటివి నమ్మొద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. మీకు ఇటువంటి కాల్స్ వస్తే , వెంటనే కాల్ కట్ చేసి మీ వాళ్ళకి ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి, తరువాత మీ దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలి. ఎట్టిపరిస్థితుల్లో , మీ అకౌంట్ వివరాలు, ఓటీపీ లు , పాస్వర్డ్ లు ఎవ్వరికి ఇవ్వకండి, వాళ్ళు అడిగిన డబ్బు ను పంపించడం చేయొద్దని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండండి - మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయండి లేదా దానికి సంబంధించిన వెబ్ సైట్ లో నమోదు చేయండి అని తెలిపారు.

# టిటిడి లడ్డూ ప్రసాదంలో కల్తీకి కారకులపై చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 21)

తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డు ప్రసాదాలలో జంతువుల యొక్క కొవ్వు కలిపి లడ్డూలు తయారుచేసి భక్తులకు అందజేస్తున్నారని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేయడం వల్ల, వెంకటేశ్వర స్వామి యొక్క కోట్లాది మంది భక్తులు ఆందోళన చెందారని, ఆ రకంగా లడ్డు ప్రసాదాలను తయారు చేసిన వ్యక్తుల మీద, నెయ్యి సప్లై చేసిన కంపెనీ మీద కఠిన చర్యలు తీసుకోవాలని గిద్దలూరులోని హిందూ సంఘాలు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. లడ్డు యొక్క నాణ్యతలో రాజీ పడకుండా, భక్తుల యొక్క మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ పంటా శివ మల్లారెడ్డి, విశ్వ హిందూపరిషత్ నాయకులు భూజుమేకల రాజు, గౌడ్ మరియు బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి మారుతి ప్రసాద్ ఇంకా నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# కాకాణి చేసిన ప్రతి పాపాన్ని ఆధారాలతో సహా నిరూపించేందుకు సిద్ధం

## సర్వేపల్లిలో ఇక కాకాణికి రాజకీయ భవిష్యత్ లేదు

## పాస్ మార్కులు కూడా రాని వైసీపీ ఇక కనుమరుగే

## మొదట జగన్మోహన్ రెడ్డిని తెలుగు, గోవర్ధన్ రెడ్డిని సంస్కారం నేర్చుకోవాలని హితవు పలుకుతున్నాం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 21)

మనుబోలు మండలం వడ్లపూడి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడారు. వంద రోజుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో 13326 గ్రామసభలను ఒకేసారి నిర్వహించి చరిత్ర సృష్టించిందన్నారు. 40 ఏళ్లకు పైగా రాజకీయ అనుభవం కలిగిన సీఎం నారా చంద్రబాబు నాయుడు వయస్సుతో పనిలేకుండా వరదల సమయంలో రేయింబవళ్లు ప్రజల మధ్య గడిపారన్నారు. ఐదేళ్ల పాటు సీఎంగా పనిచేసి ఇప్పటికీ తెలుగు మాట్లాడటం రాని వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మొదట తెలుగు నేర్చుకున్న తర్వాతే ఎన్డీఏ కూటమిని, చంద్రబాబు నాయుడిని విమర్శించాలని హితవు పలుకుతున్నామన్నారు. సర్వేపల్లి ప్రజలతో రెండు సార్లు ఓట్లు వేయించుకుని గతంలో ఎమ్మెల్యేగా వ్యవహరించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి సంస్కారం లేకుండా వ్యవహరిస్తున్నాడు మొదట సంస్కారం, పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలని ఆయనకు సూచిస్తున్నాం..అది చేతకాకపోతే నేర్పించేందుకు మేం సిద్ధంగా ఉన్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది..జరుగుతోంది..జరగబోయేది...ఎప్పుడైనా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలోనేనని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలు, దందాలు, దోపిడీకి అంతే లేకుండాపోయిందన్నారు. సాధారణంగా 100కి 35 మార్కులు వస్తే పాస్ గా పరిగణిస్తారు. కానీ వైసీపీకి 11/175 మాత్రమే



వచ్చాయన్నారు. 11 మార్కులకు పరిమితమైన వైసీపీ కనుమరుగైపోతోందని జోస్యం చెప్పారు. మాట్లాడేందుకు అర్హత కూడా పోయిందని వైసీపీ నాయకులకు సిగ్గు,శరం లేకుండాపోయిందన్నారు.

భవిష్యత్‌లో 11 నుంచి 1కి దిగజారడానికి వారు సిద్ధమైపోయారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంచితనం కారణంగానే ఇంకా కాకాణి గోవర్ధన్ రెడ్డి బయట తిరుగుతున్నాడు. కరోనా ప్యాలెస్ లో ఖాళీగా కూర్చున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని రామకోటి రాసుకోవాలని సూచిస్తున్నామన్నారు.సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఇక రాజకీయ భవిష్యత్ లేదన్నారు. వైసీపీ హయాంలో చేసిన ప్రతి పాపాన్ని సాక్ష్యాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# తిరుమల లడ్డు పవిత్రతకు భంగపరచిన వారి మీద చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 21)

గత ప్రభుత్వంలో తిరుమల లడ్డు తయారి లో నిషేధిత నూనెలు వాడినట్టు ల్యాబ్ టెస్టింగ్‌లో బయటపడటం చాలా బాధాకరం. కోట్లాది మంది హిందూ,తిరుమల వెంకటేశ్వర స్వామి భక్తుల విశ్వాసానికి భంగ పరచిన అధికారులను అప్పటి ప్రభుత్వ పెద్దల పై చట్ట పరంగా విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా చూడాలని గిద్దలూరు బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతి పత్రము సమర్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, రమేష్, కె కృష్ణ పాల్గొన్నారు.